




# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 18-10-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 35 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## దేశంలో కరోనా పరిస్థితిపై ప్రధాని మోదీ సమీక్ష



న్యూఢిల్లీ: దేశంలో కొవిడ్-19 పరిస్థితిపై ప్రధాని నరేంద్రమోదీ సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశంలో కరోనా మహమ్మారి ప్రస్తుత స్థితి, కొవిడ్ టీకా నిర్వహణకు, సరఫరాకు తీసుకుంటున్న చర్యలు, సన్నద్ధత తదితర అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ప్రధాని మోదీతోపాటు ఈ సమావేశానికి కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ప్రధాని ప్రధాన కార్యదర్శి, దేశంలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కరోనా నిర్మూలనలో ప్రపంచ సమాజానికి భారత్ తన వంతు సాయం అందించాలని ప్రధాని పేర్కొన్నారు.

పొరుగు దేశాలకు సాయం అందించడంలో మన శక్తిని సమీప పొరుగుదేశాలకు మాత్రమే పరిమితం చేయవద్దని, ఇతర దేశాలకు కూడా విస్తరించాలని ఆయన సూచించారు. వ్యాక్సిన్‌లను, ఔషధాలను, వ్యాక్సిన్ సరఫరాకు అవసరమైన ఐటీ సాంతికతను భారత్ ప్రపంచానికి అందించాలని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రధాని కార్యాలయం ఈ వివరాలను మీడియాకు వెల్లడించింది.

## భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా
# నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవాలి

### హోంమంత్రి అమిత్ షాకు సీఎం జగన్ లేఖ



అమరావతి : భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. వరద బాధితులను ఆదుకునేందుకు, నష్ట నివారణ చర్యలకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.4450 కోట్ల మేర ఆస్తి నష్టం జరిగిందని, తక్షణ సాయంగా రూ.1000 కోట్లు మంజూరు చేయాలని కోరారు. అంతేకాకుండా జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందాన్ని ఏపీకి పంపాలని శనివారం రాసిన లేఖ ద్వారా సీఎం విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కరోనా కారణంగా ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని వరదలు ముందచెత్తడంతో తీవ్రంగా నష్టపోయామని అమిత్ షా దృష్టికి తీసుకుపోయారు.

**కేంద్ర హోం మంత్రికి సీఎం రాసిన లేఖలోని ముఖ్యాంశాలు:**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయు గుండం కారణంగా రాష్ట్రంలో ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు భారీ వర్షాలు కురిశాయి. ఒక్క 13వ తేదీనే తూర్పు గోదావరి జిల్లా ఐ.పోలవరంలో అత్యధికంగా 265.10 మి.మీ వర్షపాతం నమోదు కాగా, అదే జిల్లాలోని కాట్రేనికోనలో 228.20 మి.మీ, తాళ్లరేవులో 200.50 మి.మీ, పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో 205.30 మి.మీ, పేరవల్లిలో 204.02 మి.మీ వర్షం కురిసింది. ఎగువన తెలంగాణ, మహారాష్ట్రలో కూడా భారీ వర్షాలు కురవడంతో కృష్ణా నదికి వరద పొటెత్తింది.

దీంతో విజయవాడలోని ప్రకాశం బ్యారేజీతో సహా, పలు చోట్ల గత మూడు రోజులుగా తీవ్ర ప్రమాద హెచ్చరికలు జారీ చేసి, లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు (సహాయ శిబిరాలకు) తరలించాము భారీ వర్షాలు, వరదలతో జన జీవితం అస్తవ్యస్తమైంది. గత ఆగస్టు, సెప్టెంబరులోనూ భారీ వర్షాలు కురవడం, ఇప్పుడు సంభవించిన వరదలతో నష్టం మరింత పెరిగింది. వరసగా కురిసిన వర్షాలు రాష్ట్రంలో రహదారులను తీవ్రంగా దెబ్బతీశాయి. పలు చోట్ల చెరువులు, కాల్వలకు గండ్లు పడ్డాయి. విద్యుత్ ఉత్పత్తిపైనా వర్షాలు ప్రభావం చూపాయి.

ఎక్కడికక్కడ వాగులు ఉప్పొంగడంతో రవాణా వ్యవస్థ కూడా నిల్చిపోయింది. ఈ వర్షాల వల్ల రైతులు కూడా చాలా నష్టపోయారు. ముఖ్యంగా చేతికొచ్చే దశలో ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న, చెరకు పంటలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. అదే విధంగా కూరగాయలు, అరటి, బొప్పాయి తోటలు కూడా దారుణంగా దెబ్బ తిన్నాయి. వరద సహాయ కార్యక్రమాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది నిర్విరామంగా పని చేసినప్పటికీ, 14 మంది చనిపోయారు. వివిధ శాఖల

తరువాయి 2లో..

## అమ్మాయిలు ధైర్యంగా ఉండండి

### దివ్య కుటుంబాన్ని పరామర్శించిన హోంమంత్రి మేకతోటి సుచరిత



విజయవాడ : ప్రేమోన్మాది చేతిలో దారుణ హత్యకు గురైన విజయవాడకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని దివ్య తేజస్విని తల్లిదండ్రులు హోంమంత్రి మేకతోటి సుచరితకు లేఖ రాశారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం ఇంకో

తరువాయి 2లో..

## కృష్ణా నదికి భారీగా వరద

విజయవాడ: కృష్ణానదికి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం జలశయానికి వరద పోటెత్తుతోంది. ప్రాజెక్టులోకి 6.53లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా... 10 గేట్లను 33 అడుగుల మేర ఎత్తి 5.93లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరదనీరు చేరుతోంది. దాదాపు 4.34లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. 18 క్రస్ట్ గేట్లను 15 అడుగుల మేర ఎత్తి దిగువకు నీరు విడుదల చేశారు. పులిచింతల ప్రాజెక్టు నుంచి 4.92లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు ఇతర మార్గాల నుంచి ప్రకాశం బ్యారేజీకి భారీగా వరదనీరు వస్తోంది. 6 లక్షల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తుండగా..6లక్షల క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా పంట పొలాలు ముంపునకు గురవడంతో కృష్ణా కుడి, ఎడమ కాల్వలకు నీటి విడుదలను పూర్తిగా నిలిపివేశారు. గత

తరువాయి 2లో..

## జివిఎంసిలో వివిధ విభాగాల పనితీరును సమీక్షించిన పర్యాటకశాఖా మాత్యులు



విశాఖపట్నం : జివిఎంసి సంబందించిన పలు విభాగాల పనితీరును రాష్ట్ర పర్యాటక శాఖా మాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు(అవంతి) నగరంలోగల ప్రజా ప్రతినిదులు, జివిఎంసి కమీషనర్ తో కలసి కార్పోరేషన్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రజా ప్రతినిధులు, అడిగిన పలు సమాదానాలకు సంబందిత విభాగాదిపతులు సవివరమైన సమాదానాలు బదులిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థ పనితీరు విషయాలను మంత్రి అడుగగా కమిషనర్ సమాధానమిస్తూ

తరువాయి 2లో..






## అయ్యప్ప దర్శనానికి 250 మందే!

తిరువనంతపురం : ప్రఖ్యాత శబరిమల క్షేత్రంపై కరోనా తీవ్ర ప్రభావం చూపింది. ఆలయం తెరచిన ప్రతిసారీ వేలాదిగా భక్తులు అయ్యప్పను దర్శించుకునే వారు. కానీ, తాజాగా కేవలం 246 మంది మాత్రమే ఆన్‌లైన్ పోర్టల్‌లోని వర్చువల్ క్యూలో తమ పేర్లను నమోదు చేసుకోవడం గమనార్హం. పటిష్ఠ కొవిడ్ నిబంధనల నడుమ 7 నెలల తర్వాత తొలిసారిగా శబరిమల ఆలయం శుక్రవారం తెరచుకుంది. ఇవాళ్టి నుంచి సాధారణ భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నారు. అయితే రోజుకు కేవలం 250 మందికి మాత్రమే దర్శనానికి అనుమతిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇంతకుముందు కేరళ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఓ ప్రకటన విడుదల చేస్తూ వారం ప్రారంభంలో 1000 మంది, వారాంతాల్లో 2000 మంది భక్తులను దర్శనానికి అనుమతిస్తామని ఈ మేరకు వర్చువల్ క్యూలో వివరాలు నమోదు చేసుకోవాలని కోరిన విషయం తెలిసిందే.

తాజాగా శనివారం దర్శనానికి కేవలం 246 మంది మాత్రమే నమోదు చేసుకోవడంతో అధికారులు

తరువాయి 2లో..

## కరోనాకు ఏటా వ్యాక్సిన్ వేయించుకోవాలా?

జెనీవా : ఇతర ఇన్‌ఫ్లూయెంజా వైరస్ వ్యాక్సిన్ల మాదిరిగా కాకుండా, కొవిడ్-19 కట్టడికి ప్రతి సంవత్సరం వ్యాక్సిన్ వేయాల్సిన అవసరం ఉండకపోవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ రిచర్డ్ మిహిగో అభిప్రాయపడ్డారు. ఆరోగ్య సంస్థకు చెందిన ఆఫ్రికా ప్రాంతీయ కార్యాలయంలో రోగనిరోధకత, వ్యాక్సిన్ అభివృద్ధి కార్యక్రమం ఏరియా మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తోన్న ఆయన.. స్పుత్నిక్ వార్తా సంస్థతో మాట్లాడారు.

'వ్యాక్సిన్ ప్రభావం ఎంతకాలం ఉంటుందో అంచనా వేయడం కష్టం. ఇన్‌ఫ్లూయెంజా వైరస్ జన్యువుల్లో మార్పుల కారణంగా ఫ్లూ వ్యాక్సిన్‌ను ఏటా పునరావృతం చేయాల్సిన అవసరం ఉందన్నది వాస్తవం. కరోనా వైరస్ విషయంలో ఈ అవసరం ఉండకపోవచ్చని మేం విశ్వసిస్తున్నాం' అని రిచర్డ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే వివిధ దశల్లో ఉన్న వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చే సమయం గురించి మాట్లాడుతూ..'వివిధ రకాల చికిత్సలు, వ్యాక్సిన్లను పరీక్షించే వాతావరణాన్ని సృష్టించడమే మా పని. క్లినికల్ ప్రయోగాల ఫలితాలను గమనిస్తాం. ఫలితం

తరువాయి 2లో..




# వర్చువల్ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం




శ్రీకాకుళం : వర్చ్యువల్ ల్కో అదాలత్ కార్యక్రమం ద్వారా సత్వర న్యాయాన్ని అందించడం జరుగుతుందని జిల్లా జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి.రామకృష్ణ తెలిపారు. శనివారం, లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా కోర్టు ఆవరణలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు సత్వర న్యాయాన్ని అందించు నిమిత్తం కరోనా నేపథ్యంలో న్యాయ సేవాధికార సంస్థ వర్చ్యువల్ (వీడియో కాన్ఫరెన్సు) ద్వారా లోక్ అదాలత్ నిర్వహించ వలసినదిగా హైకోర్టు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. కావున హైకోర్టు ఆదేశాలను అనుసరించి, జిల్లా లోని అన్ని కోర్టులలోను వీడియో కాన్ఫరెన్సు ద్వారా లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఇరు పార్టీల కక్షిదారులు ఇంటి నుండే తమ కేసులను పరిష్కరించుకునేందుకు ఈ అవకాశాన్ని కలిగించడం జరిగిందని తెలిపారు. మారుమూల ప్రాంతాలలో న్యాయ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా సమయం, ధన నష్టం నివారణకు అవకాశం వుందన్నారు. త్వరితగతిన నిర్ణీత సమయంలో న్యాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా అనేక ప్రయోజనాలున్నాయన్నారు. మీడియేషన్ మరియు కౌన్సిలింగ్ ద్వారా ఇరు పార్టీలు, అంగీకారం మరియు ఆమోదం మేరకు శాంతియుతంగా పరిష్కారం లభిస్తుందన్నారు. రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇనుస్ట్రమెంట్స్ యాక్టు కేసులు, మోటారు యాక్సిడెంటు క్లెయిమ్ కేసులు, ఫ్యామిలీ కోర్టు కేసులు, లేబర్ కేసులు, ప్రభుత్వ భూసేకరణ కేసులు, బ్యాంక్ కేసులు, సివిల్ కేసులు, రెవిన్యూ కేసులు, ఇతర రెవిన్యూ కేసులు, సర్వీస్ మేటర్సు, పాత పెండింగ్ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులు, రాజీ మార్గం ద్వారా పరిష్కరించు కోవచ్చునని తెలిపారు. జిల్లా కోర్టు మరియు జిల్లాలోని ఇతర కోర్టులలోని న్యాయ సేవాధికార సంస్థ వారు వర్చువల్ ద్వారా కేసులను రాజీచేయడం ద్వారా పరిష్కరించడం జరుగుతున్నదని తెలిపారు.

కేసుల పరిష్కారానికి మూడు బెంచీల ను ఏర్పాటు చేసామని, పి.అన్నపూర్ణ, ఫ్యామిలీ కోర్టు కం-అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి మరియు జి.రాధా రాణి అడ్వోకేట్ మెంబరు లతో మొదటి బెంచ్ ఏర్పాటు చేసామని తెలిపారు. కె. నాగమణి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు జి.వనజాక్షి, అడ్వోకేట్ మెంబర్ లతో రెండవ బెంచ్ ఏర్పాటు చేసామని, కె.జయలక్ష్మి, సీనియర్ సివిల్ జడ్జి-కం-సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, అడ్వోకేట్ మెంబరు పి.రమేష్ కుమార్ లతో 3వ బెంచ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరం మేరకు మరిన్ని బెంచ్ లు ఏర్పాటు చేసి త్వరితగతిన కేసులను పరిష్కరిస్తామని జిల్లా జడ్జి తెలిపారు.

## ఈ నెల 19 నుండి విద్యార్థుల సర్టిఫికేట్లు పరిశీలన

శ్రీకాకుళం : ఈ నెల 19వ తేదీ నుండి విద్యార్థుల సర్టిఫికేట్లను పరిశీలన చేయనున్నట్లు మహాత్మా జ్యోతీ బాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల (బాలుర) ప్రిన్సిపాల్ జల్లు లక్ష్మణ మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంపోలు శాస్త్రుల పేట వద్ద గల బాలుర పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి లాటరీ పద్ధతి ద్వారా ఎంపికైన విద్యార్థుల సర్టిఫికేట్లను ఈ నెల 19 మరియు 20వ తేదీలలో పరిశీలించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

విద్యార్థి, రికార్డు షీట్స్, తల్లి తండ్రుల మరియు విద్యార్థుల ఆధార్ కార్డు జెరాక్స్ కాపీలు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం జెరాక్స్ కాపీలు మరియు 1- 4 వ తరగతి స్టడీ సర్టిఫికేట్ లు ఒరిజనల్, ఫిజికల్ ఫిట్ నెస్ సర్టిఫికేట్, తల్లి యొక్క బ్యాంకు పుస్తకం జెరాక్సు కాపీ, విద్యార్థి యొక్క ఆరు పాసు పోర్టు సైజ్ ఫోటోలు, తల్లి తండ్రుల ఫోటోలు నాలుగు తీసుకు రావాలని తెలిపారు.

## యుద్ధనపూడి అయ్యన్న పంతులు సారథ్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



విశాఖపట్నం : పెందుర్తి మండలం రాంపురం పంచాయితీ శ్రీపురం శ్రీ మహా కామేశ్వరి పీఠంలో పీఠం వ్యవస్థాపకులు మహర్షి యద్దనపూడి అయ్యన్న పంతులు సారథ్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి మంగళ ధ్వని వేద మంత్ర పఠనం గోపూజ ప్రత్యేక పూజలు చండీ హోమం కుంకుమార్చనలు నిర్వహించారు మహర్షి అయ్యన్న పంతులు దంపతులు జ్యోతిని వెలిగించి శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభించారు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు మహర్షి యద్దనపూడి అయ్యన్న పంతులు ప్రసంగిస్తూ శరన్నవరాత్రి మహోత్సవాలలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించాలన్నారు అమ్మవారికి ఇష్టమైన చండీ హోమం నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

ప్రతి ఒక్కరు తమ జీవితాలను ఆధ్యాత్మికంగా మార్చుకోవాలని సూచించారు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ మాట్లాడుతూ మహర్షి యద్దనపూడి ఆయన పంతులు గత కొన్ని సంవత్సరాలుగా లోకకళ్యాణ క్రతువు గా దసరా మహోత్సవాలు ఆధ్యాత్మికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పీఠం కార్యదర్శి పి విజయ పీఠం సభ్యులు అర్చకులు భక్తులు పాల్గొన్నారు. ఫోటో రైటర్ : జ్యోతి వెలిగించి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభిస్తున్న అయ్యన్న పంతులు

## రాజశేఖర్ కుటుంబానికి కరోనా పాజిటివ్

హైదరాబాద్: ప్రముఖ నటుడు రాజశేఖర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు కరోనా బారినపడ్డారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నామని ఆయన ట్విటర్ ద్వారా ప్రకటించారు. 'నాకు, జీవితకు, మా ఇద్దరు కుమార్తెలు శివానీ, శివాత్మికకు కరోనా పాజిటివ్ రిపోర్ట్ వచ్చిందన్న వార్తలు నిజమే. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాం. ఇద్దరు కుమార్తెలు పూర్తిగా కోలుకున్నారు. నేను, జీవిత కాస్త అనారోగ్యంతో ఉన్నాం. త్వరలోనే ఇంటికి చేరుకుంటాం... ధన్యవాదాలు' అని రాజశేఖర్ ట్వీట్ చేశారు. దీంతో ఫాలోవర్స్ వరుస కామెంట్లు చేశారు.

# రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీచే ఇ-లెర్నింగ్ సెంటరు ప్రారంభం




విశాఖపట్నం : తోట గరువు వద్ద ఉన్న బి.ఎన్. ఆర్ నగర్ లో రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ ప్రెసిడెంట్ రొటేరియన్ కెప్టెన్. ఆర్. ఎస్. కాళీ ప్రసాద్ ప్రారంభించారు. అధ్యక్షతన రొటేరియన్ జి. రాంబాబు గారు, మారుతీ ఆర్థిక సహకారం తో 2 కంప్యూటర్లు,ఎల్.ఇ. డి టి.వి ఏర్పాటు చేశారు. నేడు డిజిటల్ ప్రపంచంలో కంప్యూటర్ విద్య అనేది ఎంతో అవసరం. ఆన్లైన్ ద్వారా అన్ని కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రాథమిక విద్య ఎంత అవసరమో కంప్యూటర్ విద్య కూడా అంతే అవసరం. దూరం వెళ్లి నేర్చుకోవడం కష్టం అయిన వారు, డబ్బులు ఎక్కువ చెల్లించలేని వారికి ఇది గొప్ప అవకాశం. కాబట్టి ఇక్కడ ఉన్న యువతీయువకులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని వారన్నారు. అలాగే రొటేరియన్ కె. మారుతి మాట్లాడుతూ లెర్నింగ్ లెర్నింగ్ కాన్సెప్ట్తో చదువుకోవాలి. నేర్చుకోవాలి, చదువుతూ ఆదాయం సంపాదించే విధంగా ఆలోచనా విధానం మారాలి అని అన్నారు. కమ్యూనిటి హాల్ ని విజ్ఞాన, నైపుణ్య శిక్షణా కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలియ జేశారు. రోటరీ క్లబ్ సభ్యులు ,సెక్రెటరీ బి.విట్ఠల్ ప్రసాదరావు, డి. వి.వర్మ, ఎస్.రఘురాం, ఆర్.నీరజ, చిన్నారావు పాల్గొన్నారు. విసిసి రమా దేవి మాట్లాడుతూ కాలనీ ప్రారంభం నుంచి వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఇక్కడ పనిచేస్తూ బాలలలో వినోదం వికాసం పెంచటానికి కృషి చేస్తున్నది. ఈ మారుమూల ఇటువంటి సహాయం చేస్తున్న రోటరీ క్లబ్ కి ధన్యవాదాలు తెలియ జేశారు. స్థానిక విసిసి ఆర్గనైజర్ భారతి, లక్ష్మి, గౌరి, బిఎన్ఆర్ నగర్ సంక్షేమ కమిటీ ప్రెసిడెంట్ నాగరాజు, పావని, నాయుడు, లావణ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న.., ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం : "పేద ప్రజల ఆశాజ్యోతి ఎమ్మెల్యే వాసుపల్లి..వైసిపి మాజీ యువజన అధ్యక్షుడు విల్లూరి భాస్కర రావు... ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్.. పూర్ణ మార్కెట్ శ్రీ దుర్గాలమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకున్నారు. వైసీపీ మాజీ యువజన అధ్యక్షుడు విల్లూరి భాస్కర రావు, పార్టీ శ్రేణులు దేవాలయ వర్గాలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.. శాలువ, పూలమాలలతో విల్లూరి ఎమ్మెల్యే వాసుపల్లిని ఘనంగా సత్కరించారు.. వాసుపల్లి "పేద ప్రజల ఆశాజ్యోతి" అని ఆయన కొనియాడారు. ఆయన సారథ్యంలో.. దక్షిణ నియోజకవర్గంలో పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించిందని ఆయన స్పష్టం చేశారు.

## గ్రావిటీ స్కీమ్‌లో నిర్మించిన మంచినీటి ట్యాంక్, కుళాయిలు ప్రారంభం



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకుల గాంధీ

కొయ్యూరు : కొయ్యూరు మండలం అంతాడ పంచాయతీ మారుమూల గ్రామం డేకురాయి గ్రామంలో శనివారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకులగాంధీ ఇస్పోసిస్, విశాఖజిల్లా నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో గ్రావిటీ స్కీమ్‌లో నిర్మించిన మంచినీటి ట్యాంక్, కుళాయిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత మారుమూల ప్రాంతమైన డేకురాయిపై ప్రత్యేక చొరవ తీసుకొని మంచినీటి సౌకర్యం కల్పించడానికి శ్రమించిన రీమల చంద్రరావు సేవలను కొనియాడారు. అలాగే అంతాడ పంచాయతీలో గల మారుమూల గ్రామాలైన గంపరాయి, టెంకలపనుకు, ఎద్దుమామిడి, గరిడ మొదలైన గ్రామాలకు బతకడానికి కావలసిన కనీస సదుపాయాలు లేకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ప్రభుత్వాలు వచ్చినా ఈ ప్రజలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఆదివాసీలంటే ఇలాగే ఉండాలనే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నాయని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలకు ఉపయోగపడే నిరంతరం ప్రజల కోసం పని చేసే వ్యక్తులనే ఎన్నుకోవాలని గ్రామస్థులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అరకు జిల్లా అధ్యక్షులు రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చ అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చ కార్యదర్శి కూడా కృష్ణారావు, ఉపాధ్యక్షులు కురసా రాజారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందోలి ఉమ, బిజెపి కొయ్యూరు మండలాధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు, జెడ్పీటీసీ అభ్యర్థి కూడా నూకరాజు, జిల్లా సభ్యుడు అరిమెల రాజు, గ్రామ పెద్దలు కొర్రా గణేష్, వంతల బాబురావు, వంతల భీమరాజు, మామిడి రవణ, లోవరాజు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## కరోనాకు ఏటా వ్యాక్సిన్ వేయించుకోవాలా?

ఎప్పుడు అనేది మాత్రం ఊహించడం కష్టం' అని వెల్లడించారు. ప్రస్తుతం ఆస్ట్రాజెనికా, జాన్సన్ అండ్ జాన్సన్, నోవావ్యాక్స్ వ్యాక్సిన్లు దక్షిణాఫ్రికాలో క్లినికల్ ప్రయోగాల దశలో ఉన్నట్లు రిచర్డ్ వెల్లడించారు. ఒక వాలంటీరుకు అనారోగ్య పరిస్థితి తలెత్తడంతో జాన్సన్ అండ్ జాన్సన్ తన క్లినికల్ ప్రయోగాలను తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే.

## కృష్ణా నదికి భారీగా వరద

నాలుగైదు రోజులుగా ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలోకి 180 టీఎంసీలు విడుదలైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటి వరకు దాదాపు 900 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిపోయింది.

## అమ్మాయిలు ధైర్యంగా ఉండండి

ఆడబిడ్డకు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. దివ్యను దారుణంగా చంపిన ఉన్మాదికి విధించే శిక్ష రాష్ట్ర చరిత్రలో నిలిచిపోవాలి కోరారు. ఆడపిల్లలపై దాడులు చేయాలంటేనే భయపడేలా శిక్ష ఉండాలని లేఖలో పేర్కొన్నారు. మా పాపకు తక్షణ న్యాయం జరిగేలా చేయాలని విజ్ఞప్తి చేశారు. క్రీస్తురాజపురంలో చాలామంది గుట్కా, గంజాయి, మద్యానికి బానిసలై ఉన్మాదులుగా మారుతున్నారని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి అరాచకాలకు అడ్డుకట్ట వేయాలి శనివారం రాసిన లేఖలో కోరారు.

దివ్య కుటుంబాన్ని పరామర్శించిన సుచరిత

దివ్య తల్లిదండ్రులకు శనివారం సాయంత్ర సుచరిత పరామర్శించారు. దివ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భగా తమకు న్యాయం చేయాలని కోరుతూ లేఖను హోంమంత్రికి అందించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని సుచరిత భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా హోంమంత్రి సుచరిత మాట్లాడుతూ.. 'దివ్య ఘటన బాధాకరం. ఘటనపై సీఎం జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దివ్య కుటుంబానికి అండగా ఉంటాం. తల్లిదండ్రులు కోరుకున్నట్లుగా సత్వరం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం. నిందితుడిపై ఎస్సీఎస్టీ, 302 కేసు నమోదు చేశాం. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. అమ్మాయిలు ధైర్యంగా ఉండాలి. ఎలాంటి సమస్య వచ్చినా తల్లిదండ్రులకు చెప్పాలి. 100కు ఫోన్ చేస్తే పోలీసులు వెంటనే స్పందిస్తారు. ప్రతి ఒక్కరూ దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి:' అని పేర్కొన్నారు.

కాగా నగరంలోని క్రీస్తురాజపురం కొండ ప్రాంతానికి చెందిన వంకాయలపాటి దివ్య తేజశ్విని (22) పై బుడిగి నాగేంద్రబాబు (25) అలియాస్ చిన్నస్వామి కత్తితో దాడిచేసి హతమార్చిన సంగతి తెలిసిందే. దీనిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

### భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవాలి

ప్రాథమిక అంచనాల ప్రకారం దాదాపు రూ.4450 కోట్ల మేర నష్టం జరిగింది.

ఈ నేపథ్యంలో రాష్ట్రానికి కేంద్రం అండగా నిలవాల్సి ఉంది.

పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు చేపట్టి, తిరిగి సాధారణ పరిస్థితికి తీసుకు రావడం కోసం తక్షణమే ముందస్తుగా కనీసం రూ.1000 కోట్లు మంజూరు చేయాలి.

అదే విధంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడం కోసం వెంటనే కేంద్ర బృందాన్ని పంపించాలి. ఇప్పటికే కోవిడ్ -19తో ఆర్థికంగా నష్టపోయి ఉన్న రాష్ట్రంలో, ఇప్పుడు ఈ వర్షాలు, వరదలు పరిస్థితిని మరింత దారుణంగా మార్చాయి.

కాబట్టి రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు మీ అండ, చేయూత ఎంతో అవసరమని విజ్ఞప్తి చేస్తున్నాను.. అని లేఖలో కోరారు.

## అయ్యప్ప దర్శనానికి 250 మందే!

దర్శనాల సంఖ్యను 250కి కుదించారు. మరోవైపు కేరళలో రెండోసారి కరోనా విజృంభిస్తుండటంతో అధికారులు అప్రమత్తతతో వ్యవహరిస్తున్నారు. దర్శనానికి వచ్చే భక్తులు కచ్చితంగా మాస్కులు ధరించాలని, దర్శనానికి 48 గంటల ముందు కరోనా నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న వారికి మాత్రమే అనుమతిస్తామని ఇప్పటికే మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. అంతేకాకుండా స్వామివారికి నెయ్యాభిషేకం, భక్తులకు అన్నదానాలను రద్దుచేశారు. 10 సంవత్సరాల లోపు చిన్నారులు, 60 ఏళ్లు దాటిన వారిని దర్శనానికి అనుమతించడం లేదు. పంపా నదిలో స్నానాలను తాత్కాలికంగా నిలిపివేశారు. భక్తుల స్నానాలకు వీలుగా అక్కడ షవర్లను ఏర్పాటు చేశారు. సన్నిధానంలో రాత్రి బస చేసేందుకు వీలు లేదు. స్వామివారికి నెలవారీ పూజలు ఐదురోజుల పాటు జరగనున్నాయి. అనంతరం నవంబర్ 16 నుంచి అయ్యప్ప మండల దీక్షలు ప్రారంభం కానున్నాయి.

## జివిఎంసిలో వివిధ విభాగాల పనితీరును సమీక్షించిన పర్యాటకశాఖా మాత్యులు



కార్పోరేషన్ 572 వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసామని, వాటిలో వివిధ కేటగిరీలలో కార్యదర్శులు ప్రభుత్వ అదేశాల ప్రకారంగా పరిపాలన కార్యదర్శుల అధ్వర్యంలో విదులు నిర్వహిస్తున్నామని చెప్పారు. అన్ని సచివాలయాల పరిధిలో 10,200 మంది వాలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. రెవెన్యూ విభాగపు పనితీరును సమీక్షిస్తూ మంత్రివర్యులు అడిగిన ప్రశ్నలకు కమిషనర్ సమాధానమిస్తూ సంవత్సరమునకు రూ.350.00 కోట్లు ఆస్తి పన్ను, రూ.150.00 కోట్లు నీటి చార్జీలు రూపంలో, పట్టణ ప్రణాళికా విభాగం ద్వారా రూ.100.00 కోట్లు రాబడి రాగా, ఆ మొత్తంతోనే కార్పోరేషన్ నిర్వహణ చేస్తున్నామన్నారు.

పట్టణ ప్రణాళిక పనితీరుపై మంత్రివర్యులు సమీక్షిస్తూ ఇంటికి ప్లాను మంజూరు జరుగుతున్న విదానం, అక్రమ కట్టడాల నియంత్రణ, బిపీఎస్ అమలు తీరుపై చర్చించగా చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత సమాధానమిస్తూ ప్రభుత్వ ఆదేశాల పరంగా ఓబిఎమ్ఎస్ పద్ధతి ద్వారా ఇండ్ల నిర్మాణ ప్లానులను మంజూరు జరుగుతున్నదని, బిపిఎస్ విదానం కింద 6120 అప్లికేషన్లు రాగా 5800 అప్లికేషన్లు పరిష్కరించబడగా మిగిలినవి నెల ఆఖరిలోగా పరిష్కరిస్తామన్నారు. సాంకేతిక పరంగా కొత్త యాప్ ను ప్రస్తుతం నగరంలో జరుగుతున్న నిర్మాణదశలో ఉన్న కట్టడాలను గుర్తిస్తున్నామన్నారు.

జివిఎంసి ఇంజనీరింగు పనితీరుపై సమీక్షించగా ప్రధాన ఇంజనీరు బదులిస్తూ ఈ సంవత్సరంలో రూ.382.00కోట్లు ప్రతిపాదిత పనులు ప్రారంబించడమైనదని, రూ.130.00 కోట్లు పనులు సాధారణ పనులైన రోడ్లు, కాలువల పనులు సంబందించినవి ప్రధాన ఇంజనీరు వివరించారు. కాపులుప్పడ దంపింగు యార్డులో చేపడుతున్న చెత్త రహిత ప్రాజెక్టులపై మంత్రివర్యులు అడిగిన ప్రశ్నలకు కమిషనర్ సవివరణమైన సమాధానమిచ్చారు. ప్రజారోగ్య పనితీరుపై కమిషనర్ సమాధానమిస్తూ, ఉన్నకార్మీకులతోనే జివిఎంసి పరిధిలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామని, వాటి పనితీరును కూడా క్షేత్ర స్థాయిలో వివిధ స్థాయి అధికారులు పరిశీలన చేస్తున్నారని కమిషనర్ వివరించారు. నగరంలో ఆధునిక స్మశాన వాటికల ఏర్పాటు గురుంచి మంత్రివర్యులు వివరణ అడుగగా, ఇప్పటికే నగరంలో మూడు చోట్ల చావులమదుం, బక్కన్నపాలెం, గాజువాక స్మశాన వాటికల ఆధునికరణకు చర్యలు చేపడుతున్నామని, అనకాపల్లి, పెందుర్తిలలో ఆధునిక స్మశాన వాటికలు నిర్మాణానికిగల అవకాశాలను పరిశీలిస్తున్నామని కమిషనర్ వివరించారు. కోవిడ్ పై కమిషనర్ వివరిస్తూ, జూలై నుండి నేటివరకు 1,66,000 టెస్టులు చేయగా 24000 కేసులు పోజిటివ్ గా గుర్తించామని, మొదటిలో నూటికి సుమారు 30 శాతం పోజిటివ్ కేసులు రాగా, ప్రస్తుతం 3 నుండి 4 శాతం వరకు కేసులు నమోదు అవుతున్నాయని కమిషనర్ మంత్రివర్యులకు వివరించారు. నగర పరిధిలో గల శాసన సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు కమిషనర్ మరియు సంబందిత విభాగాదిపతులు సమాధానమిచ్చారు.

ఈ సమీక్షా సమావేశంలో శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, ఎ.అదీప్ రాజ్, తిప్పల నాగిరెడ్డి, నియోజిక వర్గ సమన్వయ కర్తలు కె.కె.రాజు, వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్, అదనపు కమిషనర్లు అవ్వారి వెంకట రమణి, డా. వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజనీరు వెంకటేశ్వర రావు, చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, పి.డి.(యు.సి.డి) వై. శ్రీనివాస రావు, డిసి(ఆర్) ఫణిరాం, పర్యవేక్షక ఇంజనీరులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ ఎంవివి.సత్యనారాయణ కు

## అభినందనలు తెలిపిన రెయ్యి వెంకటరమణ



కంచరపాలెం : కాన్స్టిట్యూషన్ ఆఫ్ పార్లమెంటరీ ఫ్రెండ్ షిప్ గ్రూప్ లో విశాఖ ఎంపీ ఎం.వి.వి సత్య నారాయణ ను ఎంపిక చేయడం అభినంద నీయమని వైసీపీ 51వ వార్డు అభ్యర్థి రెయ్యివెంకటరమణ ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం విశాఖ ఎంపీ ఎం.వి.వి సత్య నారాయణ ను మర్యాద పూర్వకంగా కలసిన రెయ్యివెంకటరమణ శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలియజేశారు.

భవిష్యత్తులో విశాఖ పార్లమెంట్ నుంచి ఫిన్లాండ్ దేశానికి ప్రాతినిధ్యం వహించనున్న సందర్భంగా విశాఖ ప్రజలు గర్వించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా విశాఖ పట్నంలో ఉన్న ప్రధాన సమస్యలు పార్ల మెంటులో తమ గళం ద్వారా వినిపించి విశాఖ అభివృద్ధికి పాటు పడాలని కోరారు.

### అభివృద్ధి సూచిలో వెనుకబడిన పాయకరావుపేట

# నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలి

**- జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్**






విశాఖపట్నం : నియోజకవర్గంలో జరుగుచున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి నియోజకర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలని జిల్లా కలక్టరు అధికారులకు సూచించారు. శనివారం పాయకరావుపేట మండల పరిషత్ సమావేశమందిరంలో అధికారులతో నియోజక వర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 65 కోట్ల అభివృద్ధిపనులు, 10 కోట్ల రూపాయల ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయని వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను అదేశించారు. నిర్మాణ పనులను మార్చి 31 నాటికి పూర్తి చేయాలని, నిర్మాణాలను వినియోగానికి సిద్దం చేయాలని తెలిపారు. ప్రజల వద్దకే సేవలందించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చారని, సచివాలయాల ద్వారా 50 శాఖలకు చెందిన 541 సేవలను ప్రజలకు అందించటం జరుగుతుందన్నారు. అనంతరం నక్కపల్లి మండలం వేంపాడు సచివాలయంను జిల్లా కలక్టరు ఆకస్మిక తనిఖీ చేసారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి సమగ్ర వివరాలతో కూడిన డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎం .పి.డి.ఒ., కార్యదర్శి లకు మెమో జారీ చేయాలని ఆదేశించారు. సచివాలయ సేవలపై ముఖ్యమంత్రి నిరంతర ర్యవేక్షణ చేస్తున్నారని, సచివాలయం ద్వారా అందించే సేవల విషయం లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల నుండి వినతులు స్వీకరించారు. వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ల ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు, నర్సీపట్నం సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



గాజువాక: మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని అప్పుడే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అదనపు జిల్లా సెషన్స్ కోర్ట్ కమ్ ప్రతేక న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,మహిళ న్యాయవాది డి. ఎస్. శైలజాదేవి పేర్కొన్నారు. షిప్ యార్డ్ కళాశాల పూర్వ విద్యార్థిని, మహిళా న్యాయవాది డి. ఎస్. శైలజ దేవిని అదనపు జిల్లా సెషన్స్ కోర్ట్ కమ్ ప్రతేక న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా శనివారం షిప్యార్డ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రతి నిధులు పుష్పగుచ్ఛనిచ్చి అభినందించారు. ఈ సందర్భంగా శైలజ దేవి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు తన తరుపున సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. సమాజంలో మహిళల పట్ల దాడులు, వివక్షతకు గురికాకుండా వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు కృషి చేస్తానన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరితోడ్పాటు అవసరమని కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి కరణం అప్పలరాజు, కార్యవర్గ సభ్యులు ననేషనల్ అవార్డు గ్రహీత యు. వి. రావ్ లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, రమ్మిజునిషా బేగం, బి. వెంకటేశ్వరావ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించాలి



కంచరపాలెం : సచివాలయాల్లో విదులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయ పాలన పాటించాలని జీవీఎంసీ జోన్ -4 కమీషనర్ పి.సింహచలం స్పష్టం చేశారు. జివియంసి 48వ వార్డు పరిధి బాపూజీ నగర్ 272 సచివాలయాన్ని శనివారం ఆయన సంధర్శించారు. ఈ మేరకు సచివాలయాల్లో రికార్డులు పరిశీలించిన న ఆయన రికార్డుల నిర్వహణలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇండెక్స్ తదతర రికార్డులు లు శక్రమంగా నిర్వహించాలని అదేశించారు. అదేవిదంగా స్పందన కార్యక్రమం ధ్వార వస్తున్న పిర్యాదులు వాటి వివరాలు ఇప్పటికప్పుడు రికార్డుల్లో పొందుపరిచి తనకు నివేదిక సమర్పించాలని సూచించారు. అదేవిధంగా అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో సమయానికి ముందే హాజరవ్వాలని సూచించారు . సమయపాలన పాటించని సిబ్బంధిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఇఈ రత్నాల రాజు తదితరులు వున్నారు.

### నాణ్యమైన విద్యుత్ సరఫరాకు

## వ్యవసాయ మోటార్లుకు మీటర్లు




అచ్యుతాపురం : రైతులపై భారం పడకుండ నాణ్యమైన విద్యుత్ సరపరాకు వ్యవసాయ మోటార్లుకు మీటర్లు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని విద్యుత్ శాఖ ఏఈ రవిశంకర్ అన్నారు. శనివారం విద్యుత్ శాఖ ఆద్వర్యంలో ఎంజె.పురం, పెదపాడు గ్రామ సచివాలయాలలో వైఎస్ఆర్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 30 సం.ల పాటు ఉచిత విద్యుత్ అమలువాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం 10 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోనా లచ్చన నాయుడు (బుజ్జి), భీముని వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

### దుర్గాదేవిని దర్శించుకున్న

## అనందభారతి స్వామి



పరవాడ : యంగ్‌మెన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శనివారము పరవాడ సంతబయల తాజామాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, లక్ష్మి దంపతులు చేతులు మీదగా దుర్గాదేవిని విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ మేరకు సమరసత సేవా ఫౌండేషన్ శ్రీశ్రీశ్రీ కృష్ణ చరణ్ ఆనందభారతి స్వామి పరవాడ దుర్గాదేవి నవ రాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుక్క రవికుమార్, పైలా అప్పలనాయుడు, తేలు రవణాజీ,గండి అప్పలనాయుడు ఉప మండల కన్వీనర్ వానపల్లి అప్పలరాజు మండల ధర్మ ప్రచారక్ వెన్నల అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మధురవాడ లో మొదలైన దసరా సంబరాలు



మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి మధురవాడ స్వతంత్రనగర్ ఇలవేల్పు శ్రీలక్ష్మీదేవి అమ్మవారి ఆలయంలో శనివారం నుండి దసరా మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా పోతిననా నాజీ, అనురాధ దంపతులు పసుపు కుంకాలు సమర్పించి అమ్మవారి ఉత్సవాలను శనివారం ప్రారంభించారు.శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయ అధ్యక్షుడు వాసుపిల్లి బండియ్య,కమిటీవారి ఆధ్వర్యంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారంఆశ్వయుజ శుద్ధ పాడ్యమి అమ్మవారికి ఆలయ అర్చకులు పూలఖండం గౌరీశంకర్ ఆధ్వర్యంలో అమ్మ వారికి వివిధరకాల సుగంధ భరితమైన పుష్పాలతో స్వర్ణకవచాలంకృత దుర్గాదేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం నుండి తొమ్మిది రోజులపాటు తొమ్మిది రూపాలుగా అమ్మవారికి భక్తులు దర్శించుకోవచ్చునని ఆలయ అర్చకులు తెలియపరిచారు. ఆలయానికి వచ్చే భక్తులు, గ్రామస్తులు కొవిడ్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని తెలియపరిచారు. అలాగే 6 వ వార్డు పరిధి మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు పై కొలువైయున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు శనివారం కోవిడ్ నిబంధనలు పాటించి ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు అమ్మవారి ఆలయ నైరుతి భాగంలో నవ దుర్గలు, 64 యోగిని దేవలతో సహా అమ్మవారి కళశ స్థాపన చంద్రంపాలెం వాస్తవ్యులు శ్రీ హనుమంతు లక్ష్మీనారాయణ శ్రీమతి రమణమ్మ దంపతులు, శ్రీ హనుమంతు అప్పన్న శ్రీమతి రమణమ్మ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులుచే ఆలయ అర్చకులు పట్నాల హరిప్రసాద్ శర్మ కళశ స్థాపన చేశారు. అనంతరం ఆలయంలో ఉన్న అమ్మవారి మూల విరాట్ కు పంచామృత సుగంధ జలాభిషేకం జరిపించడం జరిగింది, అనంతరం అమ్మవారిని శ్రీ స్వర్ణ రజతాలంకృత దుర్గాదేవి గా అలంకరించి, సూర్య నమస్కారములు, సహస్ర కుంకుమ అర్చనలు అలాగే హెూమం నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి నైవేద్యాలు సమర్పించారు.

ఈ పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కోవిడ్ నిబంధనలు పాటించి అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా కృష్ణం నాయుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్య క్షులు పివిజి అప్పా రావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి జగుపిల్లి అప్పా రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిళ్లా శ్రీనువాసరావు, పిళ్లా రామారావు,ఆలయ ముఖ్య సభ్యులు పిళ్లా కృష్ణమూర్తిపాత్రుడు, పోతిన పైడి రాజు, పిళ్లా పోతురాజు పిళ్లా అప్పన్న, ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరి ప్రసాద్, మూర్తి శర్మ, హరిశర్మ, తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు

### కరోనా ప్రభావంతో పుట్టినరోజు వేడుకలకు

## దూరంగా మాజీ ఎమ్మెల్యే రాజు

- టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నాగ బొడ్డేడ గంగాధర్

చోడవరం : కరోనా మహమ్మారి విజృంభిస్తున్న దృష్ట్యా మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎఎస్ రాజు ఆదివారం జరగాల్సిన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్ శనివారం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎవరు నిరుత్సాహ పడవద్దు అని, శుభాకాంక్షలు తెలపాలి అనుకునేవారు ఫోన్ ద్వారా తెలపాలని సూచించారు.

# వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



గాజువాక : పారిశ్రామికప్రాంతంలోని గాజువాక, కూర్మన్నపాలెం, ఆగనంపూడి, లంకెలపాలెం, ఉక్కు నగరం, అకిరెడ్డిపాలెం, పెదగంట్యాడ, సిందియా, మల్కాపురం, శ్రీహరిపురం, ఆర్టీసీ డిపో,నక్కవానిపాలెం తదితర ప్రాంతాల్లో వెలసిన హిందువులు ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ దుర్గామాత అమ్మవారి దేవాలయాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం నుంచి ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో భక్తులు అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలను పూజారులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ దుర్గామాత మహాదేవి అని, ప్రతీ ఏడాది దసరా సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం భక్తులకు ఆనవాయితీగా వస్తుందని పూజారులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని,అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ నెల25 విజయదశమి రోజున ముగింపు ఉత్సవాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

షీలా నగర్ లోని లలితాదేవి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజాకార్యక్రమనికి ముఖ్యఅతిథిగా గాజువాక వైకాపా ఇంచార్జ్ దేవన్ రెడ్డి, పార్లమెంటరీ వైకాపా సేవాదళ్ అధ్యక్షురాలు ఈగలపాటి యువశ్రీ, వార్డు అధ్యక్షులు సన్యాసిరావు కమిటీ మెంబర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ ఆ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించినట్లు అమ్మవారు శక్తిని ప్రసాదించాలని ప్రార్దించినట్లు తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## ట్రంప్‌పై ప్రవాసుల వైముఖ్యం

అమెరికాలోని ఓటర్లలో ఇండియన్- అమెరికన్ కమ్యూనిటీ వాళ్లు ఒక శాతం కన్నా తక్కువే కానీ, అక్కడి ప్రవాసుల్లో ఈ కమ్యూనిటీ రెండో అత్యంత పెద్ద గ్రూపు. అమెరికాలో దాదాపు 40 లక్షల మంది ప్రవాస భారతీయులున్నారు. ఇందులో సుమారు సగం కాలిఫోర్నియా, న్యూయార్క్, టెక్సాస్, ఫ్లోరిడా రాష్ట్రాల్లో ఉన్నారు. ఇక్కడి ఓటింగ్ ఎన్నికల్లో కీలక ప్రభావం చూపుతుందనే అభిప్రాయాలున్నాయి. హెచ్ 1 బీ వీసాలు, ఇమిగ్రేషన్, ఆర్థిక, ఆరోగ్య, పర్యావరణ అంశాల్లోనూ ట్రంప్ కన్నా బిడెన్ మాటలు ప్రవాసులకు ధీమానిస్తున్నాయి.

అమెరికా అధ్యక్ష ఎన్నికలు రకరకాలుగా ఉత్కంఠ రేకెత్తిస్తున్నా మనవరకు చూస్తే అమెరికాలో నివసిస్తున్న ఇండియన్- అమెరికన్లు ఎటువైపు మొగ్గుతారనేది ఆసక్తికరం. ప్రస్తుత అధ్యక్షుడు

రిపబ్లికన్ పార్టీకి చెందిన డొనాల్డ్ ట్రంప్‌తో డెమొక్రటిక్ పార్టీ తరపున జో బిడెన్ తలపడుతున్నారు. అలాగే డెమొక్రటిక్ పార్టీ నుంచి భారత సంతతికి చెందిన కమలా హారిస్ పోటీకి దిగడం ఈసారి

మరింత చర్చనీయంగా మారుతున్నది. ఎన్నికల గోదాలోకి ఆమె ప్రవేశం వల్ల పరిస్థితి మారుతుందా, లేదా ట్రంప్ పాలన వ్యవహారసరళి, అమెరికాలో ఇతర దేశాల వారిపట్ల ఆయన అనుసరిస్తున్న ధోరణి అక్కడ నివసిస్తున్న భారతీయుల వైఖరిలో ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందనే ఉత్కంఠ కలుగుతున్నది. హారిస్ పోటీని ఇండియన్-అమెరికన్లు సంతోషంగా ఆహ్వానిస్తున్నట్లు ఇప్పటికే తాజాగా ఓ సర్వే కూడా అమెరికన్- ఇండియన్లు డెమొక్రటిక్ అభ్యర్థి జో బిడెన్ వైపు మొగ్గు చూపుతున్నారని స్పష్టం చేసింది. అమెరికాలో ఓటర్లుగా నమోదు

చేసుకున్నవారిలో ఏకంగా 70 శాతం మంది ఇండియన్- అమెరికన్లు ట్రంప్‌ను నిరసిస్తున్నట్లు వెల్లడైంది. దీనిని ఓ కీలక పరిణామంగానే భావించవచ్చు. కేవలం 22 శాతం మంది మాత్రమే ట్రంప్ అభ్యర్థిత్వానికి మద్దతు తెలుపుతున్నట్లు ది 2020 ఇండియన్ అమెరికన్ ఆటిట్యూడ్ సర్వే (ఐఏఎఎస్) తేల్చింది. ఇండియన్- అమెరికన్లు సాధారణంగానే డెమొక్రటిక్ పార్టీని ఎక్కువగా అభిమానిస్తారనేది ఓ అభిప్రాయం కాగా, ఈసారి ఇతర దేశాల పట్ల ట్రంప్ అనుసరిస్తున్న ధోరణి, ప్రత్యేకించి భారత్‌తో సంబంధాలు ఎవరివల్ల మెరుగవుతాయనేది ఓటింగ్‌పై ప్రభావం చూపనున్నది. అమెరికా- భారత సంబంధాలను డెమొక్రాట్లు మరింత మెరుగైనరీతిలో కొనసాగిస్తారని ప్రవాసుల్లో అత్యధికులు విశ్వసిస్తున్నారు. ఇక కమలా హారిస్‌ను ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఎంపిక చేయడమనేది మరింత మొగ్గుకు కారణమైంది. 2016 ఎన్నికల్లో ఇండియన్- అమెరికన్లలో అత్యధికులు (91 శాతం) డెమొక్రటిక్ అభ్యర్థి హిల్లరీ క్లింటన్‌కు ఓటేశారు. ఇప్పుడు కూడా వారి వైఖరిలో పెద్దగా మార్పులేదని, ఈసారీ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి అయిన బిడెన్‌ను బలపరుస్తారని సర్వే పేర్కొన్నది. భారతీయ మూలాల గురించి, ఇడ్లీ, మసాల దోశ అభిరుచి గురించి ప్రస్తావిస్తూ ఆగస్టులో కమలా హారిస్ భారతీయ మీడియా దృష్టిని ఆకట్టుకున్నారు. ఇటీవలికాలంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పరస్పర పర్యటనల నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీకి మద్దతు పెరగవచ్చని ఆ పార్టీ భావించింది. ప్రజాకర్షక ప్రయోగాలు ఇండియన్- అమెరికన్లపై అంతగా ఫలితం చూపించబోవని తాజా సర్వే అభిప్రాయపడింది. అమెరికాలో చదువుతున్న, ఉద్యోగాలు చేస్తున్న భారతీయులకు, ఇంకా అక్కడికి వెళ్లాలని కోరుకుంటున్నవారికి అక్కడ భవిష్యత్తు ఏ విధంగా ఉంటుందన్నది సహజంగానే ప్రధానమవుతుంది. వారంతా అమెరికా అధ్యక్ష అభ్యర్థులు కానీ, ఆయా పార్టీలు కానీ ప్రదర్శిస్తున్న వైఖరిని నిశితంగా పరిశీలిస్తారు. అమెరికాలో ఆర్థిక పరిస్థితి, ఆరోగ్యరక్షణ అనేవి తమ ప్రాధాన్యాలని సర్వేలో ఇండియన్ ఓటర్లు చెప్పారు. అమెరికా- భారత్ సంబంధాల అంశం ఆ తర్వాతేనని అభిప్రాయపడ్డారు. ట్రంప్ అమెరికా ఫస్ట్ నినాదంతో అనుసరిస్తున్న వైఖరి అక్కడ నివసిస్తున్న ఇతర దేశాలవారికి ఇబ్బందికరంగానే ఉన్నది. వీసాల జారీ విధానంలో ట్రంప్ నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుండగా, జో బిడెన్ అమెరికాకు రకరకాలుగా వచ్చినవారిలో కొందరికి మానవతా దృక్పథంతో పౌరసత్వం కల్పిస్తామని చెప్తున్నారు. ఇది మన ప్రవాస భారతీయులను ఆకట్టుకుంటున్నది. అమెరికాలోని ఓటర్లలో ఇండియన్- అమెరికన్ కమ్యూనిటీ వాళ్లు ఒక శాతం కన్నా తక్కువే కానీ, అక్కడి ప్రవాసుల్లో ఈ కమ్యూనిటీ రెండో అత్యంత పెద్ద గ్రూపు. అమెరికాలో దాదాపు 40 లక్షల మంది ప్రవాస భారతీయులున్నారు. ఇందులో సుమారు సగం కాలిఫోర్నియా, న్యూయార్క్, టెక్సాస్, ఫ్లోరిడా రాష్ట్రాల్లో ఉన్నారు.

## కోతకు గురవుతున్న వరాహానది గట్లు పటిష్టానికి శాశ్వత పరిష్కారం

**- జిల్లా కలక్టరు వి. వినయ్ చంద్**



విశాఖపట్నం : కోతకు గురవుతున్న వరాహానది గట్లు పటిష్టానికి శాశ్వత చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలక్టరు వి.వినయ్ చంద్ తెలియజేసారు. జిల్లాలో గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ఎస్.రాయవరం మండలం సోముదేవుపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ వినయ్ చంద్, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు తో కలిసి పర్యటించారు. కోతకు గురైన వరహనది గట్లను,రోడ్లను పరిశీలించారు. వరహానది మ్యాప్ ను పరిశీలించిన అనంతరం ఈ గట్లు కోతకు గురవడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రోయిన్ నిర్మాణం జరిగిన చోట ఈ సమస్య తలెత్తడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వరహానది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఈ గట్లు పటిష్ఠ పరిచేందుకు తీసుకున్న చర్యలు గూర్చి ఇరిగేషన్ డి.ఇ సుజాత ను అడిగి తెలుసుకున్నారు. .ఈ సమస్య పరిస్కారం కు ఇప్పటికే ప్రతిపాదనలు తయారు చేశామని డి.ఇ చెప్పడంతో త్వరితగతిన పనులు జరిగేలా చూడాలన్నారు. అనంతరం పాయకరావుపేట అతిథి గృహం వద్ద నియోజకవర్గ పరిధి అధికారులతో

సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తుపాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల వివరాలు ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే పంట నష్టం అంచనా వేసి పూర్తి సమాచారం తో ,నష్టపోయిన రైతుల వివరాల తో కూడిన నివేదికను జిల్లా కార్యాలయంకు పంపించాలని ఆదేశించారు. ఈ వరద బాధితులను ఆదుకునేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్తులో ఎటువంటి వరద వచ్చినా ఇబ్బంది లేకుండా ఉండేలాగా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు గట్లు డిజైన్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఈ విషయం పై ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ తో పాటు జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

గతంలో గ్రోయిన్ డిజైన్ లో మార్పు కారణంగా గట్లు కోతకు గురయ్యాయని స్థానికులు తెలియజేసారని, దీనిపై పూర్తి సమాచారం కొరకు ఎస్.ఈ నుంచి నివేదిక కోరానని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పంట నష్టం సుమారు ఆరు వేల హెక్టార్లలో రూ.70 కోట్లుగా ప్రాథమిక అంచనా వేస్తున్నా మని కలెక్టర్ తెలిపారు. పూర్తి స్థాయి సమాచారంతో సోమవారం ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, యితర అధికారులు పాల్గొన్నారు.



## గాజువాకలో అనధికార బడ్డీలు తొలగింపు

గాజువాక : జోన్-5 జోనల్ కమిషనర్ శ్రీధర్ ఆదేశాలను పాటించుకుండా గాజువాక పరిధిలో ఎక్కడబడితే అక్కడ ఏర్పాటు చేసిన అనధికార బడ్డీలను గాజువాక టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం తొలగించారు.

ఈ సంద ర్భంగా గాజువాక టౌన్ ప్లానింగ్ అధికారులు మాట్లాడుతూ చీఫ్ టౌన్ ప్లానింగ్ అధికారి విద్యున్నలత ఆదేశాల మేరకు అనధికార బడ్డీలను తోలింగించినట్లు తెలిపారు. ఎటువంటి అను మతి లేకుండా బడ్డీలను ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని




హెచ్చరించారు. ఈ తొలగింపు కార్యక్రమంలో గాజువాక టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమకవియం

### 'సంస్కరించుకుందాం'

అంకితభావం... త్యాగనిరతి... సేవా ధృక్పథం లాంటి
ఆదర్శభావ లక్షణాల ఆనవాళ్లు అంతరించి పోతుంటే...
అవినీతి... ఉన్మాదం... ఉగ్రవాదపు పోకడల
ఊడలు పాకుతూ... ఉసురులు పోసుకుని... ఊపిరిలు హరిస్తుంటే...
విజ్ఞత... విలువలు... విధేయతలను జనం విస్మరిస్తుంటే...
మానవీయ సంబంధాలు మరుగున పడిపోతుంటే...
మమతానురాగాలు మసకబారి పోతుంటే...
ఘన సంస్కృతిని నేడు గెద్దల పాలు చేస్తుంటే...
ప్రగతీ ఉంది... దిగజారుడుతనం పెరిగింది
ఉపేక్షిస్తే... మన ఔనత్యాన్ని కోల్పోతాం
జాగృతమై మనం... సంస్కరించే దిశగా సాగుదాం...

...రచయిత
కె.వి.ఎస్. నరసింహం

## పంచాంగం

మాసం : నిజ ఆశ్వయుజ; తిథి :విదియ రా.9.06; స్వాతి ప.12.41; సా.వ.5.56ల 7.26

ఆదివారం 18 -10 -2020


**మేషం** : ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం. **వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. **మిథునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. **కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. **సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. చేపట్టిన పనులు అర్థాంతరంగా ముగించాల్సి వస్తుంది. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. **కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం. **తుల** : కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. **వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించినంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. **ధనుస్సు** : స్త్రీలకు అలంకరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు. **మకరం** :గృహంలో మార్పులు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. విదేశీయాన యత్నాలలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చుకోకండి. **కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లోని వారి శ్రమకు తగిన ప్రతిఫలం కానరాదు. **మీనం** : మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందుకుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. ఆరోగ్యం విషయంలో అధికమైన జాగ్రత్త అవసరం. అవివాహితులకు శుభదాయకమైన వార్తలు తెలుస్తాయి. క్రయవిక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ముఖ్యుల గురించి ధనం వెచ్చిస్తారు.

## మారుమూల ప్రాంతాల వారికి కార్పొరేట్ వైద్యం అందాలి

**- ప్రతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణానికి ప్రణాళికలు**

**- మండపేటలో హాస్పిటల్ నిర్మాణానికి 9 కోట్లు మంజూరు చేసిన సీఎం జగన్**

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని**



తూర్పుగోదావరి : రాష్ట్రములో అన్ని ప్రాంతాల్లో కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డి కృత సంకల్పంతో ఉన్నట్టు ఏపి డిప్యూటీ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని తెలిపారు....ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణానికి త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డిచే శంకుస్థాపన లు కూడ జరగడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు మంత్రి ఆళ్ల నాని తెలిపారు...తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలోని హాసనాబాద్ లో మాజీ డిప్యూటీ సీఎం, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభోస్ చంద్ర బోస్ ను మంత్రి ఆళ్ల నాని శనివారం పరామర్శించారు.

పిల్లి సుబాష్ చంద్ర బోస్ సతీమణి సత్యనారాయణమ్మ ఇటీవల మృతి చెం ద డంతో ఎంపీ బోస్ ను పరామర్శించడానికి మంత్రి ఆళ్ల నాని హాసనాబాద్ వచ్చారు....మండపేటలో ప్రస్తుతం ఉన్న 30బెడ్స్ హాస్పిటల్ను 50బెడ్స్ హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయాలని ఎంపీ సుబాష్ చంద్ర బోస్ మంత్రి ఆళ్ల నానికి విజ్ఞప్తి చేశారు... దీనికి సంబందించిన బ్లు ప్రింట్ను మంత్రి ఆళ్ల నాని పరిశీలించారు.. ఈ సందర్భంగా మంత్రి ఆళ్ల నాని మాట్లాడుతూ మండపేటలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డి 50బెడ్స్ హాస్పిటల్ నిర్మాణానికి 9కోట్లు రూపాయలు మంజూరు చేసినట్టు మంత్రి ఆళ్ల నాని చేప్పారు.. త్వరలోనే పనులు ప్రారంభం చేస్తామని, అదే విధంగా రామచంద్రపురంలో ప్రస్తుతం ఉన్న 100పడకల హాస్పిటల్ ను మరింత అభివృద్ధి చేస్నున్నామని ఖాళీగా ఉన్న వైద్యులు పోస్టు కూడ త్వరలో భర్తీ చేస్తామని, శిధిలావస్థలో ఉన్న మెడికల్ సిబ్బంది క్వాటర్స్ కూడ మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి ఆళ్ల నాని తెలిపారు.

వైద్య రంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డి ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇస్తున్నారని, రాష్ట్రములో ప్రస్తుతం ఉన్న 11మెడికల్ కాలేజ్లకు అధనంగా మరో 16మెడికల్ కాలేజీలు నిర్మాణం చేయనున్నామని, ఇప్పటికే స్థల పరిశీలిన పూర్తి అయిందని మంత్రి ఆళ్ల నాని పేర్కొన్నారు.

## బి.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ అదృశ్యం



కంచరపాలెం : ఉత్రఫుడ్ రాష్ట్రానికి చెందిన బి.ఎస్ .ఎఫ్ కానిస్టేబుల్ అదృశ్యమైనట్లు ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసు లకు విశాఖ బి.ఎస్ .ఎఫ్ అదికారులు పిర్యాదు చేసారు. ఇందుకు సంబందించి ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి . ఉత్రఖండ్ రాష్ట్రానికి చెందిన సంజయ్ కుమార్ ( 36 ) ఒడిషా మల్లాజ్ గిరిలో బి.ఎస్ .ఎఫ్ కానిస్టేబుల్ విదులు నిర్వహిస్తున్నాడు . అయితే ఇటివలే అతడి అదికారులు కోరాపుట్ బదిలీ చేయడంతో సెలవు పై ఉత్రఖండ్ కి వెల్లిన

సంజయ్ కుమార్ తిరిగి రిపోర్ట్ చేసేందుకు గత నెల 30 న ఉత్రఖండ్ నుండి బయలుదేరి విమానశ్రయం నుంచి డిల్లీ మీదుగా ఈనెల 1 విశాఖ విమానశ్రయానికి చేరుకున్నాడు . అయితే రోజులు గడిస్తున్న విశాఖ నుండి ఒడిషా మల్లాజ్ గిరి క్యాంప్ కార్యాలయానికి సంజయ్ కుమార్ చేరుకోక పావటంతో బి.ఎస్ .ఎఫ్ పోలీసు లు శనివారం ఎయిర్ పోర్ట్ జోన్ పోలీసు పిర్యాధు చేసారు ... కేసు నమోదు చేసుకున్న పోలీసు లు దర్యాప్తు చేపట్టారు.

# యంగ్‌మెన్స్ ఆధ్వర్యంలో దుర్గాదేవి విగ్రహప్రతిష్ట

## ముఖ్యఅతిథిలుగా మాజీ సర్పంచ్ చుక్కా దంపతులు



పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రులు మహోత్సవంలో భాగంగా శనివారం యంగ్ మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట తాజా మాజీ సర్పంచ్ చుక్క రామనాయుడు దంపతులు చేతుల మీదుగా నిర్వహించారు. ఈనెల 17 శనివారం నుంచి ఆదివారం 25 విజయ దశమి వరకు ప్రతి రోజా ఉదయం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు కోవిద్ నిబంధనలు అనుసరిస్తూ నిర్వహింస్తూనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పోతల అప్పలనాయుడు, బండారు రామా రావు, గండి ఈశ్వరరావు, పయిల టివి అప్పారావు, పయిల రామచంద్రరావు,చుక్క రవి కుమార్, బానోత్ బలరామ్, రొంగలి అప్పలనాయుడు, పైల హరీష్, చుక్క సన్యాసి రావు, గండి నమో, రొంగలి అప్పల నాయుడు, పరవాడ జగదీశ్, రాధాకృష్ణ, ద్వారపూడి శ్రీనివాసరావు,తేలు రమణాజీ, గండి అప్పలనాయుడు, గండి చంగిరి శ్రీనివాసరావు, గెడ్డం రామారావు, చుక్క అప్పలనాయుడు, పయిల రాధాకృష్ణ, గండి లోకేష్, గండి చందర్రావు,గండి కూర్మా రావు, చుక్క నోమో, పయిల రాధాకృష్ణ, రాజనా వెంకటరమణ, చుక్క గోపి,బొడ్డు బుజ్జి,గండి సురేష్, పాలు డైరీ ప్రెసిడెంట్ పయిల మురళి,కుంద్రపు చిన్నబాబు, కర్రి సంతోష్, తెగేటి నవీన్,పయిల సన్నీ, గండి అప్పారావు, వడిసిల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి మండపాలకు అనుమతి లేదు

- సారా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు
- గంజాయి జాడ తెలిస్తే తాట తీస్తా
- దేవరాపల్లి ఎస్ఐ సింహాచలం



దేవరాపల్లి : కోవిడ్ నియంత్రణలో భాగంగా దుర్గాదేవి మండపాలకు ఎటువంటి అనుమతులు లేవని స్థానిక ఎస్ ఐ పి. సింహాచలం అన్నారు. దేవరాపల్లిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. అనుమతుల కోసం ఎవరూ ప్రయత్నం చేయవద్దని, నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మండపాలు నిర్మించి ఉత్సవాలు జరిపితే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో నాటుసారా, బెల్ట్ షాపులు నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే నాటుసారా తయారుదారులపై నిఘా ఉంచి, వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.త్వరలో వీటిపై అన్ని గ్రామలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. మండలంలో ఉన్నత అధికారుల అనుమతి లేకుండా మందుగుండు తయారు చేసిన, విక్రయించిన వారిపై చర్యలు తప్పవన్నారు. మండలంలో ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ ఆంక్షలు తప్పగా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ వాహనంలో సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలన్నారు. ప్రజలు పోలీసులతో మమేకమై ఉంటే మా సహాయ సహకారాలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ ఏ పి పోలీస్ సేవా యాప్ ను వినియోగించుకోవాలని అన్నారు. గంజాయి అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టి దాని నిర్మూలనకు చర్యలు చేపడతామన్నారు. గంజాయితో ఎవరూ పట్టుబడ్డ వారి తాట తీస్తామని హెచ్చరించారు.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న బొప్పాయి తోటలు



అంబేరుపురం మగత కల్లాల వద్ద భారీ వర్షం ధాటికి దెబ్బతిన్న శరగడం శ్రీనివాసరావు కు చెందిన బొప్పాయి తోట

చోడవరం : మండలంలోని ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పొలాల్లో మీరు జరగడంతో బొప్పాయి తోటలు దెబ్బతిన్నాయి. మండలంలోని అంబేరు పురం మగత కు చెందిన రైతులు, నరసాపురం రైతులు అంతర పంటలుగా బొప్పాయి, బెండ, కాకర తదితర వాణిజ్య పంటలను సాగు చేస్తూ ఉంటారు. అయితే గత నెలరోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాల్లో నీరు చేరి సుమారు 70 సెంట్ల భూమిలో వేసిన బొప్పాయి, అంతరపంటగా వేసిన కాకర, బెండ పంట కూడా పూర్తిగా దెబ్బతిందని సాగు చేస్తున్న రైతులు శరగడం శ్రీనివాస్ రావు, శరగడం సోము నాయుడు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట సాగుకు 30 నుంచి 40 వేల వరకు ఖర్చు చేశామని, డిసెంబర్ నెలలో పంట చేతికి వస్తుందన్న సమయంలో భారీ వర్షాలకు పంట దెబ్బతిని పూర్తిగా నష్టపోవాల్సి వచ్చిందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరుతున్నారు.

# జక్కంపూడి రాజాకు మద్ధతుగా

# వైయస్ఆర్‌సీపీ వైద్య విభాగం - వి.వి.కృష్ణారావు



రాజమహేంద్రవరం : తూ.గో.జిల్లా రాజమహేంద్రవరంలో గల పేపర్ మిల్లు కార్మికులకు న్యాయం చేయని పేపర్ మిల్లు యాజమాన్య మొండి వైఖరిని నిరసిస్తూ, ప్రతి కార్మికుడికి న్యాయం జరిగే వరకు తాను అండగా నిలబడతానని భరోసానిస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రాజానగరం శాసన సభ్యులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ జక్కంపూడి.రాజా కు మద్దతుగా తూర్పు గోదావరి జిల్లా వైయస్ ఆర్ సీపీ వైద్య విభాగం ప్రెసిడెంట్,బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.వి.కృష్ణారావు, వైయస్ఆర్ సీపీ వైద్య విభాగం వైస్ ప్రెసిడెంట్, బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్.రామ లక్ష్మణరావు, వైయస్ఆర్ సీపీ వైస్ ప్రెసిడెంట్,బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ తూ.గో. జిల్లా అధ్యక్షుడు అద్దంకి.సూర్య మరియు వైసీపీ వైద్య విభాగం వైస్ ప్రెసిడెంట్ ల్యాబ్ కిరణ్ తదితరులు పాల్గొని... ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కు మద్దతుగా సంఘీభావము తెలిపారు.

## కియోస్క్‌ల ద్వారానే ఎరువులు

గుర్ల : మండలంలోని మన్యపురిపేటలో జరిగిన గ్రామసభలో మండల ప్రత్యేకాధికారి పద్మావతి పాల్గొన్నారు. అర్హత ఉన్నా పింఛన్లు మంజూరు కాలేదని పలువురు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రైతుభరోసా కేంద్రంలో కియోస్కుల పని తీరుని పరిశీలించారు. రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు వీటి ద్వారా అందిస్తామన్నారు. నాడు-నేడు పనులను పరిశీలించారు. ఎంపీడీవో కామేశ్వరరావు, వ్యవసాయాధికారి అనురాధ పాల్గొన్నారు.

# జీలుగులపాడు గ్రామంలో 13 అడుగుల కొండచిలువ

## స్థానికుల చేతిలో హతం





అనంతగిరి : అనంతగిరి మండలం లో చిలకలగెడ్డ పంచాయతీ గోస్తని నది కి ఆనుకొని ఉన్న జీలుగులపాడు గ్రామం లో సన్యాసి రావు అనే వ్యక్తి గోస్తని నది వైపు వెళ్తుండగా ఆ వ్యక్తికి అకస్మాత్తుగా ఒక భారీ కొండచిలువ కనిపించింది ఆ వ్యక్తి బారి అరుపులు వేయగా పక్కనే ఉన్న స్థానిక గ్రామస్తులు గమనించి ఆ స్థలానికి చేరుకున్నారు చూడగానే సుమారు 13 అడుగుల కొండ చిలువ కనిపించింది వెంటనే స్థానికులు సహాయంతో కొండచిలువను హత మార్చారు. గ్రామస్తులంతా హమ్మయ్య అనీ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న జెండగరువు వాటర్ షెడ్

## - మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు



అనంతగిరి : వాలాసి పంచాయతీ జెండాగరువు గ్రామంలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ఆధ్వర్యంలో నిర్మించబడిన వాటర్ షెడ్ ప్రస్తుతం భారీ వర్షాలకు పూర్తిగా పాడయిపోయింది గ్రామస్తులు తెలిపిన వివరాలు కొండ ప్రాంతం నుంచి వస్తున్న వాగులు అన్నీ కూడ వాటర్ షెడ్ లో నిల్వ ఉండటానికి కోసం ప్రభుత్వాలు వాటర్ షెడ్ నిర్మాణం చేపట్టారని అలాగే వేసవి కాలపు సమయంలో గిరిజన ప్రాంతంలో నీటి కొరత రాకూడదని ఉద్దేశంతో ఇటువంటి వాటర్ షెడ్ లు ఏర్పాటు చేశారని తెలిపారు అలాగే గత కొద్ది రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు వాటర్ షెడ్ పూర్తిగా ధ్వజం అయి రోడ్డు మీదకు బండరాళ్లతో వచ్చిందని తెలిపారు రహదారి మీద ప్రయాణించే వాహనదారులకు అదుపు తప్పే ప్రమాదం ఉందని తెలిపారు అలాగే కొంచెం నాణ్యతగా నిర్మించాలని కోరారు. తక్షణమే అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నాగవంశీయులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కు

# కృషి చేసిన మంత్రి అవంతీకి ఋణపడి ఉంటాం



భీమునిపట్నం: జీవీఎంసి భీమిలి జోన్ 3వ వార్డు లో నాగవంశీయుల కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాగవంశం సభ్యులు మాట్లాడుతూ మంత్రి వై సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, మంత్రి అవంతి శ్రీనివాస్ లు నాగవంశంకు ప్రత్యేక కార్పొరేషన్ రావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగ వంశీయులు కంటుభుక్త. ముత్యాలరావు , గాడు సన్యాసినాయుడు, అప్పికొండ అప్పల నాయుడు, మొకర నర్సింగరావు, రాంబుక్త ప్రభాకర్ నాయుడు, ఏర్నింటి అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న తోడు కింద 53 మంది దరఖాస్తులు

గొలుగొండ : జగనన్న తోడు పథకానికి 53 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నట్లు గొలుగొండ మండల ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రామచంద్రనాయుడు తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చిరు వ్యాపారులకి ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

## నావెల్ డాక్‌యార్డ్ లో జరిగిన వర్క్స్ కమిటీ ఎన్నికలలో

# విజయకేతనం ఎగురవేసిన ఐఎన్ఎస్‌యు యూనియన్



విశాఖపట్నం : నావెల్ డాక్ యార్డ్ లో జరిగిన వర్క్స్ కమిటీ ఎన్నికలలో 10 స్థానాలకు గాను 9 స్థానాలలో ఐఎన్‌సియు యూనియన్ ను బలపరచిన 9 మంది అభ్యర్థులు (ఐఎన్‌టియుసి, ఐఎన్‌టియుసి, అండ్ ఎస్‌సి, ఎస్‌టి ఆప్లిప్పు అసోసియేషన్ మరియు ఐఎన్‌సిఈయూ) విజయ కేతనం ఎగురవేసింది. ఈ ఎన్నికలలో ఐ ఎన్ సి యూ యూనియన్ బలపరచిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టించి పని చేసిన కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాము. ఈ ఎన్నికలలో మా మీద అపారమైన నమ్మకంతో విజయం చేకూర్చిన కార్మిక, ఉద్యోగ సోదర, సోదరీమానులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాము. కార్మికులు మా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే సంత్సరముల కాలములో వర్క్స్ కమిటీ పరిధిలోని సమస్యలతో పాటు కార్మికులకు ఎదురయ్యే ప్రతి సమస్యను సకాలములో పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఐఎన్‌సియూ యూనియన్ జనరల్ సెక్రటరీ బి. ఎస్. రెడ్డి, ప్రెసిడెంట్ యాసా ప్రకాశ రావు, ట్రెజరర్ ఐ. వి. సంకరరావు, ఈఎన్ సి ఈ యూ ప్రెసిడెంట్ కిరణం కుమార్, మరియు ఇతర ఐఎన్‌సి ఈ యూ ఆఫీస్ సిబ్బంది పారుపూడి రవి, కే. శ్రీధర్, ఎస్. ఎస్. వార ప్రసాద్ రెడ్డి , బి. బోర్గేశ్, ఇతరులు పాల్గొన్నారు.

## గిరి చైతన్య సంస్థ ఆధ్వర్యంలో గుమ్మ పంచాయితీ కేంద్రంలోముఖాముఖి..



అనంతగిరి : అనంతగిరి మండలంలో గుమ్మ పంచాయితీ కేంద్రంలో గిరిచైతన్య సంస్థ, నేచర్ సంస్థ, డి.కె.ఆస్ట్రియా సహకారంతో సచివాలయాధికారులు పంచాయితీ ప్రజలతోశుక్రవారం ముఖముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితిలోగల 13 గ్రామాల ప్రజలు హాజరై సామాజిక సమస్యలు వ్యక్తిగత సమస్యలు పై అధికారులతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషిచేయాలని కోరారు. అలాగే కార్యదర్శి లావణ్య మాట్లాడుతూ, సమస్యలన్నింటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరి స్తామని పై అధికారులకు సిపారసు చేసి సమస్య పరస్కారాకృషిచేస్తామని అన్నారు. సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ అధికారులకు ప్రజలకు అను సంధానకర్తగా అనుసరించి సమస్యలు పరిష్కా రానికి కృషి చేస్తూ ఉంటామని అందులో భాగంగానే ముఖాముఖి కార్యక్రమం నిర్వహించామని వారున్నారు ఆదివాసీల సమస్య పరిస్కారంలో తమ సంస్థ ముందుంటుందని తెలిపారు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో వివిధ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాటిని తమ సంస్థ ద్వారా ప్రభుత్వానికి నివేదిక అందజేయడానికి ఆ సమస్యలను పరిష్కరించే విధంగా తమ సంస్థ కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

శుక్రవారం జరిగిన సమావేశంలో గుమ్మ పంచాయతీకి చెందిన 13 గ్రామాల గిరిజనులు సచివాలయ సిబ్బంది ఇంజినీరింగ్ అసిస్టెంట్ డీఏ జ్యోతి మాజిసర్పంచ్ ఇరన్న దొర చిన్న దేముడునేచర్, కళాబృందం కృష్ణబాబు, బంగారుబాబు గ్రామ. వాలంటీర్లు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరిదేవి అవతారంలో రత్నగిరి వనదుర్గమ్మ, కనక దుర్గమ్మలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ సత్యదేవుని సన్నిధిలో శనివారం నుండి దసరా మహోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న శ్రీ వన దుర్గమ్మ,కొండదిగువన తొలిపావాంచాల వద్ద ఉన్న కనకదుర్గమ్మ లను దసరా మహోత్సవాల లో భాగంగా శనివారం ఆశ్వీజ శుద్ధ పాడ్యమి సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవార్లను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి గా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం నుండి తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రూపాలు గా అమ్మవార్లను భక్తులు దర్శించుకోవచ్చునని దేవస్థానానికి వచ్చే భక్తులు, గ్రామస్తులు,కోవిడ్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆలయ అధికారులు సూచించారు.

## దుర్గాదేవి లక్కీడ్రా పుస్తకాలు అవిష్కరణ

ముఖ్య అతిథిగా వైసీపీ సిఇసి సభ్యులు పైలా



పరవాడ : పరవాడ గ్రామంలో బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ విజయ దుర్గాదేవి నవరాత్రుల మహోత్సవం లు సందర్భంగా బొంకులదిబ్బ వద్ద పైల శ్రీనివాస రావు, పద్మ లక్ష్మీ దంపతుల చేతుల మీదగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరగబడింది, అనంతరం లక్కీ డ్రా పుస్తకాలు ను వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని అయన చేతులు మీదగా అవిష్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, జడ్పిటిసిఅభ్యర్థి పి.ఎస్.రాజు, మండల పార్టీ అధ్యక్షులు సిరిపురపు అప్పలనాయుడు, పిఎమ్‌సి ఛైర్మన్ పైల హరీష్, బండారు రామా రావు, పైల పైడం నాయుడు, పైల వెంకట్రావ్, పైల అప్పారావు, పైల అప్పలనాయుడు, పూడి అప్పల నాయుడు, పైల నరేష్, ఇల్లపు గంగా ధర్, చీపురుపల్లి శ్రీనివాసరావు,పైల చిన్న, చిరికి కృష్ణ, పైల గుణ శేఖర్, వర్రీ నుకేంద్ర, మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కంచుమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజాకార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

గాజువాక : కుర్మన్నపాలెంలోని శ్రీ కంచుమాంబ ఆలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ప్రారంభమైన ఈ ఉత్సవాలలో శ్రీధర్ స్వామి ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు పద్మజ దంపతులు పాల్గొని వైనేశ్వరుని పూజ, పుణ్యహవచన, ఆఖండ దీపారాధన, మండపారాధన, దేవినవరాత్రల కలశ ప్రాణ ప్రతిష్ట, అష్టోత్తర శతమార్చన, నీరాజన మంత్ర పుష్పములు, వేదస్వస్తి నిర్వహించారు. అష్టోత్తర పూజ, సప్తహారలు, నీరాజన మంత్ర పుష్ప ములు అంద జేశారు. ఈ కార్య క్రమం లో పోపూరి శ్రీరామ్ మూర్తి, త్రిమూర్తులు, సునీత కొల్లి, వరలక్ష్మి, ధనలక్ష్మి,రామదాసు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## స్వర్ణ కవచ దుర్గామాతగా చోడమాంభిక



అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురంనకు కూతవేటు దూరంలో చోడపల్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ చోడమాంబిక ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు చోడమాంబిక అమ్మవారు స్వర్ణ కవచ దుర్గామాతగా భక్తులకు దర్శనమిచ్చారు.

## పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప సామర్లకోట మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం



పెద్దాపురం : శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప గారు సామర్లకోట మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశం నందు సామర్లకోట పట్టణంలో భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల్లో ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని వారికి కావలసిన వస్తువులు, త్రాగు నీరు సరఫరా, ఆరోగ్య సిబ్బందితో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా అపరిష్కృత సమస్యలు అనగా సామర్లకోట రోడ్డు విస్తరణలో అక్కడక్కడా మిగిలిపోయిన ప్రాంతాల్లో కూడా రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో...

సామర్లకోట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆడబాల కుమారా స్వామి, మాజీ బాలాత్రిపుర సుమదరి సమేత శ్రీ చాళుక్య కుమారా రామ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ఛైర్మన్ కంటే మోహన్ జగదీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కాలం ఎర్ర జెండాదే



దేవరాపల్లి : ఎర్ర జేండాదే భవిష్యత్తు కాలమని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. మండలంలోని వాలాబు గ్రామంలో కమ్యూనిస్టు పార్టి ఏర్పడి వంద ఏళ్ళు గడిచిన సందర్భంగా సిపిఎం దేవరాపల్లి మండల కమిటీ అద్వర్యంలో శనివారం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ రాజు మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టి ఏర్పడిన అప్పటి నుండి దేశ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోసించడంతో పాటు స్వతంత్ర అనంతరం అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి, పేదప్రజలు తరుపున నిలబడిందన్నారు. ప్రభుత్వ రంగసంస్థలు ప్రవేటికరణ పబ్లిక్ సెక్టార్లును కాపాడు కోవటం తో పాటు కార్మిక చట్టాలను రక్షించుకోవాడానికి రైతంగం సమస్యలు కౌలురైతులు కూలీలు సమస్యలు నిరంతరం ఆందోళనలు చెస్తూ దేశంలో మతనోన్మధ శక్తులను నివారించేందుకు సిపిఎం క్రుష్ణ చేస్తుందని తెలిపారు రానున్న కాలం ప్రజాపోరాటలు కాలమని ప్రజలు తరుపున నిలబడి పోరాటాలు చేసి ప్రజలకు అండగా నిలబడటం ద్వారానే పాలకులు మెడలు వంచగలమని తెలిపారు. భవిష్యత్తు ఎర్రజెండాదేనని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో కె. సన్యాసి, సిహెచ్. చిన దేముడు, బి. తౌడన్నదొర, బి. నాగేశ్వర రావు, బి. గణేష్, కె. రాము, గోపాలుడు, మల్లమ్మ పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర నాగవంశం సంక్షేమ సంఘం సమావేశం




భీమునిపట్నం : తగరపువలస లో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఉత్తరాంధ్ర నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంటుభుక్త రామానాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాగవంశం నాయకులు సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 4 లక్షల వరకు జనాభా ఉండి అత్యంత వెనుకబడి ఉన్నా ఇంతవరకు అభివృద్ధికి నోచుకోని బీసీ కులంగా ఉన్న నాగవంశం నకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వలన నాగవంశీయుల అభివృద్ధి జరిగే అవకాశం ఉందనీ అన్నారు నాగవంశీయులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సిఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి కి నాగవంశీయుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నాగవంశీయులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ప్రతీ వైసీపీ నాయకునకు మరియు ప్రతీ నాగవంశం నాయకునకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఆంధ్ర ప్రదేశ్ నాగవంశం సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిలకా నర్సింగ రావు, విశాఖ జిల్లా నాగవంశం సంఘం కోశాధికారి అప్పికొండ అప్పలనాయుడు, ఉత్తరాంధ్ర నాగవంశం సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి లచ్చుబుగత గణపతి, కార్యదర్శి ముకుంద శ్రీనివాస రావు, నాగవంశం నాయకులు కనకల సన్యాసినాయుడు, గాడు మురళి, లచ్చుబుగత మురళి, సంకురుభుక్త జోగారావు, సంకురుభుక్త అప్పలనాయుడు, కంటుభుక్త సూరిబాబు, టి. రామకృష్ణ, ఎన్నింటి వెంకటరావు లు పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా ప్రారంభమైన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు



గజపతినగరంలో దుర్గాదేవి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చోడవరం : మండలంలోని పలు గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దుర్గాదేవి అమ్మవారిని మండపాలలో ఏర్పాటు చేసి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గజపతి నగరం గ్రామంలో దుర్గా దేవి అమ్మవారి విగ్రహాన్ని తీసుకువెళ్లి మండపంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో శనివారం శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను సుగంధ భరితమైన పుష్పములతో అలంకరించి వెండి తిరుచ్చి వాహనంపై శ్రీ స్వామి,అమ్మవార్ల లను ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛ రణ, భక్తుల నామస్మరణ, మంగళవాయిద్యాల నడుమ తూర్పు రాజగోపురం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో వేద పండితులు ఆలయ అర్చకులు భక్తులు ఆలయ ఏఈవో కర్ర శ్రీనివాస్, సూపరింటెండెంట్ పెండ్యాల. భాస్కరరావు,టెంపుల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.




ఆర్ఐఎన్ఎల్ - సిఎస్ఆర్ చొరవ సహకారంతో, రావికమతం & విశాఖపట్నం నగరానికి చెందిన వారికి శనివారం మేము 21 మంది లబ్ధిదారులకు కృత్రిమ అవయవాలు, కాలిపర్, పొజిషనల్ పరికరాలు, ఎఎఫ్ఓలు & డెవలప్‌మెంటల్ ఎయిడ్స్ & ఉపకరణాలను అందించాము. ముఖ్య అతిథులు దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించాము.

## ప్రజాసేవలో దూసుకుపోతున్న పల్లా అప్పారావు



పరవాడ : పరవాడ మండలము పెదముషిడివాడ వైసిపి సర్పంచ్ అభ్యర్ది పల్లా అప్పారావు ప్రజాసేవలో దూసుకుపోతున్నారు. ఇటువలే వర్షాలుకు అర్అండ్‌బి రహదారులు పెద్ద పెద్ద గుంతలుగా మారాయి.శనివారము ఒక్కరోజే సుమారు అరుగురికి అదేగుంతలు వద్ద ప్రమాదాలు జరగాగ ఒక్కరికి చేయ్యు కూడా విరిగిన సంగఘటన చోటుచేసికుంది..ఈవిషయం పై స్పందించిన పెదముషిడివాడ వైసిపి సర్పంచ్ అభ్యర్ధి పల్లా అప్పారావు (కబడ్డీ) తనసొంత నిదులు వెచ్చించి రహదారి మీదగల గుంతలును పూడ్చారు..వీరు చేసిన సేవలు పట్ల హర్షం వ్యక్తము చేశారు.

## కొండ వాలు ప్రాంతాల్లో పర్యటించిన బీఎస్పీ నేత సుదర్శన్



గాజువాక: పారిశ్రామికప్రాంతంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండవాలు ప్రాంతాల్లో ప్రమాదా లకు గురైన ఇళ్ళని, బాధిత కుటుంబాలను 62వ వార్డ్ బీఎస్పీ అధ్యక్షుడు సైదా సుదర్శన్ పరామర్శించారు. జిల్లా బీ.ఎస్.పి అధ్యక్షులు అధపాక దాలిరాజు ఆదేశాల మేరకు శనివారం 62 వ వార్డ్ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు అనపర్తి సైదా సుదర్శన్ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బందికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందించలేదని, ఇంకా ఒకరోజు వర్షం కురిస్తే ఇల్లు పడిపోయే పరిస్థితి వస్తుందనే సమస్య ను స్థానికులు సైదా సుదర్శన్ దృష్టి కి తీసుకువచ్చారు. దీంతో సచివాలయం కార్యాలయంలో సంబంధిత అధికారులకు సమస్య ను పరిష్కరించాలని కోరుతూ స్థానికుల తరుపున సుదర్శన్ వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ సంబంధిత ఏ.ఈ తో మాట్లాడమని, వీలైనంత త్వరగా ప్రజల సమస్యలను పరిష్కరించమని వినతిపత్రం ద్వారా కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ.ఎస్.పి నాయకులు,తదితరులు హాజరయ్యారు.



*విశాఖ ఇలవేల్పు శ్రీ కనక మహాలక్ష్మి తల్లి ఆలయంలో దసరా ఉత్సవాలు ప్రారంభం కాగా ఈ నెల 17 నుంచి 25 వరకు నవరాత్రాలు ఈ రోజు మొదటి రోజు ఆదిలక్ష్మి లక్ష్మి కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి భక్తులు కరోనా వైరస్ దృష్టిలో ఉంచుకొని శానిటైజర్ మరియు సోషల్ డిస్టెన్స్ పాటిస్తూ దర్శనం చేసుకొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనకమహాలక్ష్మి ఆలయ ప్రధాన కార్యదర్శి జ్యోతి మాధవి ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ ఘనాపాటి తదితరులు పాల్గొన్నారు.*

## ఉక్కు ఉద్యోగుల సంక్షేమానికి ఇంటక్ కృషి



గాజువాక: ఉక్కు ఉద్యోగుల సంక్షేమం కోసం ఇంటక్ అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ తెలిపారు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు గత ఏడాది కన్నా ఈ ఏడాది తక్కువ బోనస్ ప్రకటించినప్పటికీ దేశంలో ప్రస్తుతం ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా అంగీకరించాల్సి వచ్చింది అని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్ ప్లాంట్ లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్థ ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమానికి ఇంటక్ విశేష్ కృషి చేస్తుందన్నారు. కరోనా కష్టకాలంలో సంస్థ ప్రగతికి అండగా ఉన్న ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు యాజమాన్యం ముందుకు రావాలన్నారు. ఉద్యోగులు కోవిడ్ నిబంధనలను పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు. కొవిడ్ మరణాలు ఐ ఓ డి గా యాజమాన్యం ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గంధం వెంకట్రావు ,సంపూర్ణ%శీ%, నీరుకొండ రామచంద్ర రావు, పి ఎస్ ఎన్ మూర్తి ,గోపాల్ రాజు, మద్ది అప్పలరాజు , జి వి సుబ్బయ్య , పీవీ. నగేష్, డి. మోహన్, రమణయ్య, శ్రీరామ్ మూర్తి, ఎస్ ఏ నాయుడు. కోవిరి అవతారం, గౌరి ప్రసాద్, వేణువర్మ, ప్రకాష్ గంగవరం గోపి తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీకి 100 ఏళ్ళు



అచ్యుతాపురం : ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికై ఎన్నో ఉద్యమాలు కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిందని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు రొంగలి రాము అన్నారు . భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 ఏళ్ళు అయిన సందర్బంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండలంలో పూడిమడక , అచ్యుతాపురం, తిమ్మరాజుపేట , హరిపాలెం గ్రామాలలో పతాకావిష్కరణ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కూండ్రపు సోమునాయుడు , ఎస్ కన్ను నాయుడు , బుద్ధా రంగారావు , చేపల తాతయ్య తదితరులు పాల్గొన్నారు .

## బంగారం బై బ్యాక్ మరియు మార్పిడి ఆఫర్‌ను ప్రకటించిన ఎంఎంటీసీ పాంప్

విశాఖపట్నం: ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాక దేశాలు మహమ్మారి కారణంగా ఇబ్బంది పడుతున్నాయి. ఆర్థిక పరిస్థితులు దిగజారాయి. ఎంతోమంది వ్యక్తులు, కుటుంబాలు, జ్యువెలర్స్ అనివార్యంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బంగారం ఆభరణాలను, బార్స్ లేదా నాణెములను విక్రయించడమనేది ఆర్థిక ఉపశమనం కలిగించడం వరకూ మాత్రమే ఉపయోగపడుతుంది. వినియోగదారులకు అత్యుత్తమ విలువను అందించాలన్న తమ నిబద్ధతకు అనుగుణంగా బంగారం మరియు వెండి కోసం అక్రిడియేట్ చేయబడిన గుడ్ డెలివరీ రిఫైనరీ,భారతదేశంలో మొట్టమొదటి మరియు ఒకే ఒక్క లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ (ఎల్‌బీఎంఏ) ఎంఎంటీసీ--పాంప్ నేడు ఉత్సాహపూరితమైన బై బ్యాక్ మరియు మార్పిడి ఆఫర్‌ను బంగారం కోసం ఆవిష్కరించింది.

అత్యాధునిక సాంకేతికత అంతర్జాతీయ ప్రమాణాలతో కూడి ఉండటంతో పాటుగా గరిష్ట బై బ్యాక్ లేదా మార్పిడి విలువను అందిస్తుంది. తద్వారా ఖచ్చితమైన, పారదర్శక మరియు నమ్మకమైన విలువను మీ బంగారానికి అందిస్తుంది. అమ్మకందారులు గరిష్ట విలువను తమ బంగారంపై ప్రత్యక్షబ్యాంక్ బదిలీ ద్వారా లేదా 9999/999/995 స్వచ్ఛత గోల్డ్ బార్ రూపంలో పొందవచ్చు" అని వికాస్ సింగ్, మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎంఎంటీసీ-పాంప్ అన్నారు.

## జర్నలిస్టులకు సహకారం అందిస్తా

### ఎమ్మెల్యే వాసుపల్లికి ఘనంగా సత్కారం



విశాఖపట్నం : జర్నలిస్టుల సమస్యల పరి ష్కారానికి తన వంతు సహకారం అందిం చేందుకు కృషి చేస్తానని విశాఖ దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ హామీ ఇచ్చారు. శనివారం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదరి , వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, ఫెడరేషన్ అర్బన్ అధ్యక్షుడు పి నారాయణ్, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల జిల్లా అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి ఆనంద్ తదితరులు వాసుపల్లిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....

తనకు జర్నలిస్టులతో ఎంతో కాలంగా సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నా యిన్నారు. తాను ఈ స్థాయికి రావడానికి జర్నలిస్టుల కృషి వారు తనకు ఇచ్చిన సలహాలు, తనకు, ఎంతోగానో ఉపకరించాయిన్నారు.

భవిష్యత్‌లో కూడా తన వంతు సహకారం వారికి అందిస్తానని అలాగే వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లేందుకు కూడా పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## భారీ వర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాల్లో పెద్దాపురం శాసనసభ్యులు చినరాజప్ప క్షేత్రస్థాయిలో పరిశీలన



పెద్దాపురం : పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప సామర్లకోట పట్టణం నందు పాత రెండవ మరియు ఆరవ వార్డులో భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ప్రజలను అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరతాము అని ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆడబాల కుమారా స్వామి, మాజీ బాలాత్రిపుర సుమదరి సమేత శ్రీ చాళుక్య కుమారా రామ భీమేశ్వరస్వామి వారి దేవస్థానం ఛైర్మన్ కంటే మెహన్ జగదీష్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ (చిన్ని), మాజీ మున్సిపల్ కో-అప్షన్ సభ్యులు అందుగుల జార్జి చక్రవర్తి, తెదేపా నాయకులు గొల్తి సత్యనారాయణ, తాతపూడి కృష్ణ బాబు, తాతపూడి సత్య అరుణ్ వంశీ, కాళ్ల రవీంద్ర బాబు, కాపవరపు కుమార్, బలుసు శ్రీనివాస్, బలుసు శ్రీధర్, మాజీ భీమేశ్వరస్వామి ట్రస్టు బోర్డు సభ్యులు గొల్లపల్లి కామరాజు, బడితమాని త్రిమూర్తులు, పడాల సూర్యనారాయణ (వీరబాబు), కుంచె శ్రీనివాస్, నాగం రవి చంద్ర భాస్కర్, సందీప్, ఇరుసుమళ్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

## నాగ వంశీయులకు వైసీపీ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషదాయకం

రాష్ట్ర కన్వీనర్ ఎర్నింటి కృష్ణ(కిట్టు)



విశాఖపట్నం : రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన నాగ వంశీయులకు వైసీపీ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషదాయకమైన విషయమని దీనిపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తునామని నాగవంశ సంక్షేమ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ ఎర్నింటి కృష్ణ(కిట్టు)చెప్పారు. విజయనగరం లోని దాసన్నపేట నాగవంశ సంక్షేమ భవన్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయలేని కార్పొరేషన్ ఏర్పాటును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో మేలు చేశారు కార్పొరేషన్ ఏర్పాటుతో నాగవంశీలందరికీ నాగ వంశీయులకు ఇంతవరకు కార్పొరేషన్ లేకపోవ డంతో స్వయం ఉపాధి పథకాలు పొందడం లోనూ ఉపకార వేతనాలు పొందవలెను తీవ్ర అన్యాయం జరిగిందన్నారు నగరాలకు, నాగ వంశీయులకు ఒకే కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో తమకు అన్యాయం జరిగిందని అందరూ భావించారన్నారు. ఈ నేపథ్యంలో నాగవంశ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఏర్పడిన సాధన సమితి ద్వారా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు పై ముఖ్యమంత్రికి ఈమెయిల్ ద్వారా మంత్రులు ఎమ్మెల్యేల ద్వారా అనేక విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అందరూ తమ, తమ. ప్రాంతాలలో మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చారన్నారు. అందరి కృషి ఫలితంగా దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి గుర్తింపు ఇచ్చారన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసిన చేసినందుకు ముఖ్య మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు న్నామన్నారు. దీనికి సహకరించిన రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి గారికి రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ గారికి ధర్మాన కృష్ణదాస్ గారికి సీదర అప్పల రాజు గారికి అవంతి శ్రీనివాసరావు గారికి స్పీకర్ తమ్మినేని సీతారాం గారికి ఇతర మంత్రులు ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి అధ్యక్షుడు ముని శ్రీ రామకృష్ణ సభ్యులు కాళ్ల గోపి, సత్యనారాయణ, ఆది నారాయణ, అవనాపు దేవుడు, నల్లి తేజ మద్దెల రాజు పాల్గొన్నారు



*తన గార్డెన్స్లో వెలసిన కనకదుర్గా దేవి ఆలయం లో శనివారం శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, ఆలయ ధర్మకర్త సనపల సీతారామాంజనేయులు దంపతులు కనక దుర్గా దేవి అమ్మవారి కి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ఆవరణలో శివలింగాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. ఈనెల 23వ తేదీ వరకు ఉత్సవ విగ్రహాలకు వారం రోజుల పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా మాస్కులు ధరించి, సామాజిక దూరాన్ని పాటించే భక్తులకు మాత్రమే అమ్మవారి దర్శనాన్ని కల్పించారు. సాంప్రదాయబద్ధంగా హంగులు, ఆర్భాటాలు లేకుండా అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.*

## ఇగ్నో అడ్మిషన్ల గడువు పెంపు

### జూలై 2020 విద్యా సంవత్సరానికి అక్టోబరు 25 వరకు గడువు పెంపు

విశాఖపట్నం : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో జూలై 2020 విద్యాసంవత్సరానికి గానూ వివిధ దూరవిద్యా కోర్సులతోపాటూ ఆన్లైన్ కోర్సులలో ప్రవేశాల కోసం గడువును అక్టోబరు 25వ తేదీ వరకు పెంచింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం ఒక ప్రకటన జారీ చేసింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న కోర్సులతోపాటు మొత్తం 13 ఆన్లైన్ కోర్సులకు, సుమారు 180 దూరవిద్యాకోర్సులకు అడ్మిషన్లు జోరుగా కొనసాగుతున్నాయి. అన్ని రకాల సర్టిఫికేట్, డిప్లొమా, పిజి డిప్లొమా, డిగ్రీ, పి.జి కోర్సులలో ప్రవేశాలకు అక్టోబరు 25వ తేదీ వరకు అడ్మిషన్లు ఆన్ లైన్ ద్వారా పొందే వీలుంది. ఇగ్నో వెబ్సైట్ లో ఉన్న అడ్మిషన్ల లింక్ ద్వారా లేదా కింద ఇవ్వబడిన లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు. https://ignouadmission.samarth.edu.in విశాఖపట్నం ప్రాంతీయకేంద్రం పరిధిలోని 5 జిల్లాల్లో ఉన్న అధ్యయన కేంద్రాలన్నిటిలో ఈ విద్యా సంవత్సరానికిగానూ ప్రవేశాలు పొందే వీలుంది. ప్రవేశాలన్నీ ఆన్లైన్ విధానంద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఫీజులు కూడా ఆన్లైన్ ద్వారానే కట్టాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన కోర్సులలో ఎస్ సి., ఎస్.టి. విద్యార్థులకోసం పూర్తి ఫీజు రాయితీకూడా విశ్వవిద్యాలయం కల్పిస్తోంది. మరిన్ని వివరాలకోసం ఇగ్నో వెబ్సైట్ చూడవచ్చు లేదా ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఈమెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

## విశాఖ శ్రీ శారదాపీఠం చరిత్రలో

# నూతన అధ్యాయం

- పీఠానికి నూతనంగా లోగో రూపకల్పన
- లోగోను ఆవిష్కరించిన పీఠాధిపతులు
- "అద్వైతం సత్యం" శారదాపీఠం నినాదం




విశాఖపట్నం : విశాఖ శ్రీ శారదాపీఠం నూతన అధ్యాయానికి తెరతీసింది. ఆధ్యాత్మిక రంగంలో సుదీర్ఘ ప్రయాణం సాగించిన పీఠం తొలిసారి ఒక చిహ్నానికి రూపకల్పన చేసింది. పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తరపీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివార్లు ఈ లోగోను శనివారం మధ్యాహ్నం ఆవిష్కరించారు. చినముషిడివాడలోని విశాఖ శ్రీ శారదాపీఠం ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి మాట్లాడుతూ ఆది శంకరాచార్యుల వారి అద్వైత తత్వానికి అద్దం పట్టేలా లోగోను మలిచినట్లు ప్రకటించారు.

సర్వ మానవాళిలో అద్వైత వేదాంత చింతనను పెంచేందుకు "అద్వైతం సత్యం" అనే నినాదాన్ని విశాఖ శ్రీ శారదా పీఠం విస్తృతంగా ప్రచారం కల్పించబోతోందని తెలిపారు. మానవుడు జీవన్ముక్తిని పొందడానికి సంసార సాగరాన్ని ఎందుకు వీడాలిమోక్ష సిద్ధి కోసం ఎటువంటి ప్రయత్నం చేయాలి తదితర అంశాలపై లోగోలో వివరణాత్మకమైన సందేశం ఇచ్చామన్నారు. విశాఖ శ్రీ శారదా పీఠం మహిమ యావత్ ప్రపంచమంతా చాటేలా లోగోను రూపొందించినట్లు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి ప్రకటించారు. జ్ఞానానికి చిహ్నమైన వృక్షాన్ని వృత్తాకారంలో ఎందుకు పొందుపరిచారో స్వామీజీ వివరించారు. లోగోలో శారదా పీఠం అధిష్టాన దేవత రాజశ్యామల అమ్మవారి వాహనమైన హంస, పీఠం గురుపరంపరకు ప్రతీకగా నిలిచే రుద్రాక్షలతో లోగో ఉంటుందన్నారు.

ఆధ్యాత్మిక భావాలు రేకెత్తించేలా విలక్షణంగా లోగోను రూపొందించామని తెలిపారు.

## విశాఖ ఎంపీ ఎంవివి ని కలిసిన డాక్టర్ మైథిలి



విశాఖపట్నం: కింగ్ జార్జి హాస్పిటల్ సూపరింటెండెంట్ గా భాద్యతలు చేపట్టిన డాక్టర్ మైథిలి విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ ను శనివారం ఉదయం లా సన్స్ బే కాలనీ పార్టీ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎంపీ కి పుష్పగుచ్ఛాన్ని అందజేసారు.

ఈ సందర్భంగా కే జీ హెచ్ లో ప్రస్తుత మున్న స్థితి గతులపై చర్చించారు. ఆమె తో పాటు ఆర్ ఎం ఓ డాక్టర్ విజయ శంకర్ , డాక్టర్ నవీన్ తదితరులు ఉన్నారు .

## విశాఖ శ్రీ శారదాపీఠంలో

# దసరా వేడుకలు ప్రారంభం

- బాలా త్రిపురసుందరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు
- రాజశ్యామల అమ్మవారికి పీఠాధిపతుల చేతుల మీదుగా అభిషేకం
- లోక కళ్యాణార్థం పీఠం ప్రాంగణంలో చండీ హోమం, శ్రీమత్ దేవీ భాగవత పారాయణం





విశాఖపట్నం : విశాఖ శ్రీ శారదాపీఠంలో శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బాలా త్రిపురసుందరి అమ్మవారి అవతారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శనివారం ఉదయం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, ఉత్తర పీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వాములు శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. గురువందనం చేసి మహాగణపతి పూజతో నవరాత్రి వేడుకలకు అంకురార్పణ చేశారు. అంతకు ముందు పీఠాధిపతులు గోపూజ నిర్వ హించి పీఠం ప్రాంగణంలోని దేవతా మూర్తుల ఆలయాలను సందర్శించారు.

సాంప్రదాయబద్ధంగా శమీ వృక్షం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనం తరం రాజశ్యామల అమ్మవారి ఆలయంలో విశేష అభిషేకాన్ని నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి పంచామృతాలతో అభిషే కాన్ని నిర్వహించారు. అభిషేక సమ యంలో రాజశ్యామల అమ్మవారు భక్తులకు నిజరూపంలో దర్శన మిచ్చారు.

అమ్మవారి చెంత కొలువుదీరి ఉన్న శ్రీ చక్రాన్ని కూడా ఈ సందర్భంగా అభిషేకించారు. అనంతరం పీఠం ప్రాంగణంలోని యాగశాలలో చండీ హోరీమాన్ని చేపట్టారు.

లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ నవరాత్రుల్లో ఈ యాగాన్ని తలపెట్టడం విశాఖ శ్రీ శారదా పీఠానికి ఆనవాయితీగా వస్తోంది. అలాగే సకల జనావళికి భోగ మోక్షములు ప్రసాదించాలని ప్రార్ధిస్తూ శ్రీమత్ దేవీ భాగవత పారాయణ నిర్వహించారు. ఈ పారాయణ మహా యజ్ఞం నవరాత్రి వేడుకల్లో భాగం. శరన్నవరాత్రి ఉత్సవాలలో శ్రీమత్ దేవీ భాగవత పారాయణ వింటే సకల శుభాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం.



### ఏపీలో రికార్డు స్థాయిలో కరోనా నిర్ధారణ పరీక్షలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయి. గడిచిన 24 గంటల్లో 70,881 నమూనాలు పరీక్షించగా3,676పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కేసుల సంఖ్య 7,79,146కు చేరింది.

## కొండవాలు ప్రాంతల్లో ఉన్న ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

### 48వవార్డు కొండవాలు ప్రాంతాల్లో పర్యటించిన కె.కె.రాజు



కంచరపాలెం : కొండవాలు ప్రాంతల్లో ఉన్న వర్షకాలంలో అప్రమత్తంగా ఉండాలని, అక్రమ నిర్మాణాలు మానుకోవాలని వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె .రాజు విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు జీవీఎంసీ 48 వ వార్డు పరిది బాపుజీ నగర్, శ్రీనివాసనగర్, ప్రాంతంలో వర్షాల ధాటికి కొండవాలు ప్రాంతంలో కూలీ న రక్షణ గోడను శనివారం ఉదయం ఆయన పరిశీలించారు. గత 3రోజులుగా కురుస్తున్న వర్షానికి కొండచరియలు విరిగి స్థానిక ఇల్లులు మీద పడటంతో ఆ ప్రదేశానికి వెళ్లి జి.వి.యం.సి. అధికారులతో మాట్లాడి సహాయక చర్యలు చేపట్టమన్నారు. అనంతరం వార్డులో పర్యటించి డ్రైనేజీలు, రోడ్లు, వీది లైట్లు,సమస్యలను అధికారులకు చెప్పి త్వరగతిన పనులు చేపట్టాలని చెప్పారు.

ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం గృహలు కలిపిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతే తప్పితే కొండవాలు ప్రాంతల్లో ఆవాసాలు ఏర్పాటు చేసుకోవటం ప్రమాదకరమని అన్నారు. ఇటివలే కొండవాలు ప్రాంతంలో కొండ చర్యలు ఇంటి రక్షణ గోడపై పడి మూడేళ్ల చిన్నారి మృతి చెందిన విషయాన్ని గుర్తు చేసారు. కొండవాలు ప్రాంతల్లో ప్రతి ఒక్కరు సమన్వయం పాటిస్తూ నిర్మాణ విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

పర్యటనలో జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ పి.సింహచలం , ఇ.ఈ రత్నాల రాజు , వైసీపీ వార్డు అద్యక్షుడు నీలి రవి, 48 వ వార్డు కార్పోరేటర్ అభ్యర్థి గుత్తుల తిరుమల దేవి 47 వ వార్డు అద్యక్షుడు కోరిబిల్లి విజయ్, , అల్లు శంకర్రావు, వసంతల అప్పారావు,డి.శ్రీను, గంగరాజు, పి.పద్మ,ఆర్.రాంబాబు,అనిల్,లక్ష్మణ్,అప్పారావు,భరత్ మరియు సచివాలయం సిబ్బంది వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు తదితరులు ఉన్నారు.

## శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో

# శరన్నవరాత్రి మహోత్సవములు



విశాఖపట్నం : నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములు బాగంగా నేటి ఉదయం శ్రీ అమ్మవారు "ఆదిలక్ష్మి" అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ అమ్మవారికి లక్షకుంకుమార్చన ప్రత్యేక పూజ నిర్వహించుట జరిగినది. తదుపరి శ్రీచక్రనవవర్ణార్చన నిర్వహించుట జరిగినది. నేటి అలంకరణ దాతలు శ్రీమతి శ్రీ దయానంధం సీతాకుమారి మరియు శ్రీ పచ్చి గోళ్ళ

వేమయ్య శెట్టి గార్లు మరియు రేపు "శ్రీ ధనలక్ష్మీ" అలంకారములో అమ్మవారు దర్శనమిచ్చేదరు. అలాగే అమ్మ వార్కి లకచామంతులతో పూజ నిర్వహింపబడును.

ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేశ్ కుమార్, ఆలయ కార్యనిర్వాహణాధికారిణి యస్. జె. మాధవి, సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీ వి. రాంబాబు, ( వి.బి.వి. రమణ మూర్తి, పర్యవేక్షకులు ఎస్.వి.వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు. ఏ. త్రిమూర్తులు, శ్రీమతి యు. గాయాత్రి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఉ.. 9.00 గం..ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు రోజుకొక అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చేదరు, ఈ సమయంలో భక్తులకు గర్భాలయ ప్రవేశం లేదు. భక్తులు గమనించి సహకరించమనవి. యదావిధిగా ఉదయం 5.00 గం..లకు పంచామృతాభిషేకం, ప్రతి శుక్రవారం జరుగు కీరభిషేక సేవ ఉదయం 7.00 గం..ల నుండి 8.00 గం..ల వరకు మరియు సాయంత్రం 6.00 గం.లకు పంచామృతాభిషేకం నిర్వహించబడును. ఉదయం 8.00 గం..ల నుండి 9.00 గం..లవరకు శరన్నవరాత్రులలో శ్రీ అమ్మవార్కి అలంకరణ చేయు సమయమునందు దర్శనములు నిలిపివేయబడును. ఈ విషయాన్ని యావన్మంది భక్తులు గ్రహించి సహకరించప్రార్ధన.

అభివృద్ధి పనుల నిమిత్తం విరాళం శ్రీకాకుళం వాస్తవ్యులు శ్రీమతి శ్రీ కె. రాజేశ్వరి వెంకటేశ్వర రావు వార్లు నేడు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానమునకు అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 1,01,116/-లు చెక్కు రూపంలో దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీ వి. రాంబాబుకు అందజేసినారు. దాతలచే శ్రీ అమ్మవారికి విశేష పూజ నిర్వహించి, వేద ఆశీర్వచనం చేసి, ప్రసాదం అందజేయుట జరిగినది.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com